RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -361 పేజీలు - 08 వెల - 04/- శనివారం 29 నవంబర్ 2025

# ఆంధ్రకు ఎల్లప్పుడూ కేంద్ర సహకారం

## అమరావతిలో పలు బ్యాంకులకు నిర్మలాసీతారామన్ శంకుస్థాపన



**అమరావతి పునర్నిర్మాణం సంతోషదాయకం**

**అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం**

**రాజధాని నిర్మించిడం మూమూలు విషయం కాదు**

**రాజధాని లో బ్యాంకులన్నీ ఒకేచోటకు రావడం సంతోషం**

**రైతులకు అండగా కార్యకలాపాలు సాగాలని ఆర్థికమంత్రి ఆకాంక్ష**

**అమరావతిలో పలు బ్యాంకులకు నిర్మలాసీతారామన్ శంకుస్థాపన**

అమరావతి, **నవంబర్28ఆంధ్ర ప్రగతి**

రాజధానిలో 25 బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు లోకేష్, నారాయణ హాజరయ్యారు. రాజధాని సీడ్ యాక్సెస్ రహదారి పక్కన సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద మొదటి బ్లాక్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలా సాతీరామన్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రీస్టార్ట్ చేయటం సంతోషం. దేశంలో ఒక కొత్త రాజధాని నగరం నిర్మించటం సామాన్యమైన విషయం కాదు. నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోదీ కూడా సహకరిస్తున్నారు. అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం లాంటింది. ఇంత పెద్ద నగరానికి ఆర్థికంగా భరోసా ఉండాలన్న నిర్ణయంతోనే ఇవాళ పీఎస్‌యూ సంస్థలు ప్రధాన కార్యాలయాలు వస్తున్నాయి. 5 ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా సంస్థలు ఇక్కడ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాయి. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఒకే చోట బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు ఉండటం అభినందనీయం అని నిర్మల అన్నారు.రాజధాని నిర్మాణంలో రైతుల త్యాగాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదు. బ్యాంకులన్నీ రైతులకు ఇబ్బందులు లేకుండామిగతా 2లో...

# ఉడుపి సుపరిపాలనకు కర్మభూమి

**ఉడుపిలో ప్రధాని మోదీ**


**: లక్ష కంఠాలతో భగవద్గీత పఠనం**

**కర్ణాటకలోని ఉడుపిలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ**

**ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠంలో ప్రత్యేక పూజలు**

**లక్ష కంఠ భగవద్గీత పఠనం కార్యక్రమంలో పాల్గొన్నారు**

**ఉడుపి బీజేపీ సుపరిపాలనకు కర్మభూమి అని వ్యాఖ్య**



2లో.

# అమరావతి రెండో దశకు శ్రీకారం...



## కొత్తగా 20 వేల ఎకరాల సమీకరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

**అమరావతి రెండో దశ భూ సమీకరణకు ఏపీ కేబినెట్ ఆమోదం**

**ఏడు గ్రామాల పరిధిలో 16,666 ఎకరాల సేకరణకు నిర్ణయం**

**ప్రభుత్వ భూమితో కలిపి మొత్తం 20 వేల ఎకరాలు సమీకరించాలని లక్ష్యం**

**అభివృద్ధికి సహకరించాలని, ఐక్యంగా ఉండాలని రైతులకు సీఎం చంద్రబాబు సూచన**

**ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకే భూ సమీకరణ అని ప్రభుత్వం వెల్లడి**

2లో.



2లో.

# భారత్‌కు పుతిన్ పర్యటన తేదీలు ఖరారు

**డిసెంబర్ 4, 5 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్న పుతిన్**

**వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్న రష్యా అధ్యక్షుడు**

**ప్రధాని మోదీతో ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు**

**పుతిన్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రత్యేక విందు**

# ఏపీ ఉద్యోగుల ఈహెచ్‌ఎస్ కష్టాలకు చెక్..

**ఏడుగురు సభ్యులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు**

**8 వారాల్లోగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఆదేశం**

**ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ సంఘాల హర్షం**

అమరావతి, **నవంబర్28ఆంధ్ర ప్రగతి**

ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య పథకం (ఈహెచ్‌ఎస్)లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. పథకం అమలులో ఉన్న దీర్ఘకాలిక లోపాలను సరిదిద్దేందుకు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఏడుగురు సభ్యులతో కూడిన ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. మిగతా 2లో...

# సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నాం


**జనవరి 1న ఆయుధాలు వదిలి వస్తాం**

**ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖ**

రాయపూర్,నవంబర్28(ఆర్ఎన్ఎ): మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. మహారాష్ట్ర- మధ్యప్రదేశ్- ఛత్తీస్‌గఢ్ ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖను విడుదల చేశారు.మిగతా 2లో...



# ఏపీలో పంచాయతీల విభజనపై నిషేధం ఎత్తివేత



## కొత్త పంచాయతీల ఏర్పాటు, విలీనాలకు మార్గం సుగమం

**2020లో ఎన్నికల నేపథ్యంలో విధించిన నిషేధాన్ని తొలగించిన ప్రభుత్వం**

**పంచాయతీరాజ్ కమిషనర్ విజ్ఞప్తి మేరకు కీలక నిర్ణయం**

**ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వుల జారీ**

అమరావతి, **నవంబర్28ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ పంచాయతీల పునర్వ్యవస్థీకరణపై కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో గ్రామ పంచాయతీల విభజన, విలీనం, పునర్వ్యవస్థీకరణపై గత ఐదేళ్లుగా అమల్లో ఉన్న నిషేధాన్ని తక్షణమే ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం కోసం కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటుకు, ఇప్పటికే ఉన్నవాటిని సమీప పట్టణ స్థానిక సంస్థల్లో విలీనం చేసేందుకు మార్గం సుగమమైంది.మిగతా 2లో...

# పంచాయితీ ఎన్నికలపై సిఎం ఫోకస్

**1నుంచి రేవంత్ జిల్లాల పర్యటన**



హైదరాబాద్,, నవంబర్28ఆంధ్ర ప్రగతి

పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో సిఎం మరోమారు జిల్లాల్లో పర్యటించి పార్టీ అభ్యర్థలను గెలిపించేందుకు ప్రచారం నిర్వహించనున్నారు. ఈ క్రమంలో జిల్లాల పర్యటనకు సీఎం రేవంత్ సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసింది. మొత్తం ఆరు రోజుల పాటు సీఎం జిల్లాల టూర్ కొనసాగనుంది. ఆరు రోజులు ఆరు జిల్లాల్లో సీఎం రేవంత్ పర్యటించనున్నారు.మిగతా 2లో...

# పంచాయితీ ఎన్నికలను అడ్డుకోలేము



**స్థానిక ఎన్నికల జీవో 46పై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ..**

**ఎన్నికల నిర్వహణకు తొలగిన అడ్డంకులు**

**ప్రస్తుత దశలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసిన ధర్మాసనం**

**ఆరు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం**

**హైదరాబాద్,, నవంబర్28ఆంధ్ర ప్రగతి**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. ఎన్నికల్లో రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.46పై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ జీవోను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై శుక్రవారం విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం, ప్రస్తుత దశలో ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది.మిగతా 2లో...

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఉడుపి సుపరిపాలనకు కర్మభూమి

## ఉడుపిలో ప్రధాని మోదీ: లక్ష కంఠాలతో భగవద్గీత పఠనం

, **నవంబర్28ఆంధ్ర ప్రగతి**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్ణాటకలోని ఉడుపిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసిద్ధ శ్రీకృష్ణ మఠాన్ని సందర్శించి, 'లక్ష కంఠ భగవద్గీత పఠనం' కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు నగరంలో నిర్వహించిన భారీ ర్యాలీలో ప్రజలు ఆయనపై పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు.
అనంతరం శ్రీకృష్ణ మఠానికి చేరుకున్న మోదీకి, జగద్గురు శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ స్వాగతం పలికి సత్కరించారు. విద్యార్థులు, సన్యాసులు, పండితులు, వివిధ రంగాల పౌరులతో కలిసి లక్ష మంది ఏకకాలంలో భగవద్గీతను పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాని కూడా పాలుపంచుకున్నారు.
ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, ఉడుపి తనకు చాలా ప్రత్యేకమైన ప్రదేశమని అన్నారు. జనసంఘ్, భారతీయ జనతా పార్టీల సుపరిపాలన నమూనాకు ఉడుపి ఒక కర్మభూమి అని అభివర్ణించారు. 1968లోనే ఇక్కడి ప్రజలు జనసంఘ్ తరఫున వీఎస్ ఆచార్యను మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నుకొని సుపరిపాలనకు పునాది వేశారని ఆయన గుర్తు చేసుకున్నారు. పర్యటనలో భాగంగా, కార్యక్రమానికి హాజరైన చిన్నారులు గీసిన చిత్రాలను వారి దగ్గర నుంచి సేకరించాలని ప్రధాని తన భద్రతా సిబ్బందిని కోరడం ప్రత్యేకంగా నిలిచింది.

# ఏపీ ఉద్యోగుల ఈహెచ్‌ఎస్ కష్టాలకు చెక్..

(మొదటి పేజీ తరువాయి)

ఈ కమిటీ 8 వారాల్లోగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నేతృత్వంలోని ఈ కమిటీలో జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వ్యయ విభాగం కార్యదర్శి, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు సీఈవోతో పాటు ఇద్దరు ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు చోటు కల్పించారు. గత నెలలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ఈహెచ్‌ఎస్ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు తాజాగా కమిటీ ఏర్పాటైంది.ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేయడంపై ఏపీ జేఏసీ ఛైర్మన్ విద్యాసాగర్, ఏపీఎన్జీవో సంఘం ప్రధాన కార్యదర్శి డీవీ రమణ హర్షం వ్యక్తం చేశారు. ఈ కమిటీ నిర్దేశిత గడువులోగా సమస్యలన్నింటినీ పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వైద్య బిల్లుల ఆమోదంలో తీవ్ర జాప్యం జరుగుతోందని, జిల్లాల్లో మెడికల్ రీయింబర్స్‌మెంట్ పరిమితిని రూ. 50 వేల నుంచి లక్షకు పెంచాలని వారు కోరారు. అలాగే, వైద్యసేవల పరిమితిని రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పైగా పెంచాలని, పదవీ విరమణ చేసిన సీపీఎస్ ఉద్యోగులకు కూడా ఆరోగ్య కార్డులు అందించాలని విజ్ఞప్తి చేశారు. 2013లో ప్రారంభమైన ఈహెచ్‌ఎస్ పథకం ద్వారా రాష్ట్రంలో సుమారు 24 లక్షల మంది లబ్ధి పొందుతున్నారు. అయితే, ఆసుపత్రులకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం, పాత ప్యాకేజీ ధరల కారణంగా నెట్‌వర్క్ ఆసుపత్రులు సేవలు అందించడానికి విముఖత చూపుతున్నాయని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ సమస్యలన్నింటికీ కమిటీ నివేదికతో పరిష్కారం లభిస్తుందని ఉద్యోగులు ఆశిస్తున్నారు.

# పంచాయితీ ఎన్నికలను అడ్డుకోలేము

(మొదటి పేజీ తరువాయి)

ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కలిపి రిజర్వేషన్లు 50 శాతం మించరాదని నిర్దేశిస్తూ ప్రభుత్వం నవంబర్ 22న జీవో 46ను జారీ చేసింది. అయితే, ఈ జీవో చట్టవిరుద్ధంగా ఉందని, దీని ఆధారంగా ఎన్నికలు నిర్వహించకుండా నిలిపివేయాలని కోరుతూ పలు వెనుకబడిన కుల సంఘాలు హైకోర్టును ఆశ్రయించాయి.విచారణ సందర్భంగా, ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాక కోర్టులు జోక్యం చేసుకోలేవని ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది చేసిన వాదనతో ధర్మాసనం ఏకీభవించింది. సబ్-కేటగిరీ రిజర్వేషన్లు లేవనే కారణంతో ఎన్నికలను ఆపాలని కోరుతున్నారా? అని పిటిషనర్లను ప్రశ్నించింది. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, ఈ వ్యవహారంపై ఆరు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది.

# భారత్‌కు పుతిన్ పర్యటన తేదీలు ఖరారు

**డిసెంబర్ 4, 5 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్న పుతిన్**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన ఖరారైంది. 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు ఆయన డిసెంబర్ 4, 5 తేదీల్లో భారతదేశంలో పర్యటించనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు పుతిన్ భారత్‌కు వస్తున్నారని, ఈ పర్యటన తేదీలను భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. రష్యా వార్తా సంస్థ క్రెమ్లిన్ కూడా ఈ విషయాన్ని ధృవీకరించింది.ఈ పర్యటనలో భాగంగా పుతిన్ ఢిల్లీలో ప్రధాని మోదీతో కీలక చర్చలు జరుపుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వ్యూహాత్మక భాగస్వామ్యం, వాణిజ్యం సహా పలు కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. ఈ సదస్సు రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.పర్యటన సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. రష్యా అధ్యక్షుడు పుతిన్ గౌరవార్థం ప్రత్యేక విందును ఏర్పాటు చేయనున్నారు. ఈ విందుకు ప్రధాని మోదీ, పలువురు కేంద్ర మంత్రులు కూడా హాజరవుతారు. ఈ శిఖరాగ్ర సమావేశం ద్వారా ఇరు దేశాల మధ్య సహకారానికి స్పష్టమైన దిశానిర్దేశం లభిస్తుందని, ఇది ఉభయ దేశాల పురోగతికి ప్రయోజనం చేకూరుస్తుందని భావిస్తున్నారు.

# పంచాయితీ ఎన్నికలపై సిఎం ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ పర్యటన షెడ్యూల్ ఇలావుంటి. డిసెంబర్ 1న మహబూబ్ నగర్ జిల్లా మక్తల్, 2న ఖమ్మం జిల్లా కొత్తగూడెం, 3న కరీంనగర్ జిల్లా హుస్నాబాద్, 4న ఆదిలాబాద్, 5న నర్సంపేట, 6న నల్గొండ జిల్లా దేవరకొండలో పర్యటించనున్నారు.తెలంగాణలో త్వరలో పంచాయతీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. మొదటి విడత వచ్చే నెల డిసెంబర్ 11, రెండో విడత డిసెంబర్ 14, మూడో విడత డిసెంబర్ 17న ఉంటుంది. అయితే, ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేపట్టనున్నారని తెలుస్తోంది. తాజాగా, సీఎం రేవంత్ జిల్లాల పర్యటన ప్రకటనతో కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత జోష్ నెలకొంది.

# ఏపీలో పంచాయతీల విభజనపై నిషేధం ఎత్తివేత

(మొదటి పేజీ తరువాయి)

వివరాల్లోకి వెళ్తే.. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియను ప్రారంభించేందుకు 2020 మార్చిలో ప్రభుత్వం పంచాయతీల పునర్వ్యవస్థీకరణపై పూర్తిస్థాయిలో నిషేధం విధించింది. దీని ప్రకారం, పెద్ద గ్రామ పంచాయతీలను విభజించడం, చిన్న పంచాయతీలను సమీపంలోని నగర పంచాయతీలు, మున్సిపాలిటీలలో విలీనం చేయడం వంటి ప్రక్రియలు నిలిచిపోయాయి.అయితే, ఈ నిషేధాన్ని ఎత్తివేయాలని కోరుతూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఇటీవల ప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ ప్రతిపాదనను క్షుణ్ణంగా పరిశీలించిన ప్రభుత్వం, నిషేధాన్ని తొలగించాలని నిర్ణయించింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ జీవో నెం. 97ను జారీ చేశారు. తదుపరి అవసరమైన చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్ కమిషనర్‌ను ఈ ఉత్తర్వుల్లో ఆదేశించారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రంలో కొత్త పంచాయతీల ఏర్పాటు ప్రక్రియ మళ్లీ ప్రారంభం కానుంది.

# సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నాం

జనవరి 1న ఆయుధాలను విడిచి లొంగిపోతామని అందులో పేర్కొన్నారు. ఒక్కొక్కరు బదులుగా అందరం ఒకేసారి లొంగిపోతామని తెలిపారు. మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల, ఆశన్న లొంగుబాటు, హిడ్మా ఎన్‌కౌంటర్‌తో పార్టీ బలహీనమైందని పేర్కొన్నారు. మిగతావారు లొంగిపోవాలన్న కేంద్రం విజ్ఞప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. 2026 జనవరి 1న సాయుధ పోరాటాన్ని విరమించుకుంటామన్నారు. ఆయుధాలు అప్పగించి ప్రభుత్వ పునరావాసాన్ని అంగీకరిస్తామని చెప్పారు. తమకు సహకరించే రాష్ట్రంలో లొంగిపోవడానికి సిద్ధమని పేర్కొన్నారు. అందరూ లొంగిపోయే వరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రభుత్వాలు సంయమనం పాటించాలని కోరారు. జనజీవన స్రవంతిలో కలిసేందుకు తమకు కొంత సమయం కావాలని గతవారం మావోయిస్టులు లేఖ రాసిన సంగతి తెలిసిందే.

# అమరావతి రెండో దశకు శ్రీకారం...

అమరావతి, **నవంబర్28ఆంధ్ర ప్రగతి** :చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని అమరావతి ప్రాంతంలో రెండో విడత ల్యాండ్ పూలింగ్ చేపట్టాలని రాష్ట్ర కేబినెట్‌లో ఆమోదం తెలిపింది. సిఎం చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేబినేట్ భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. వివిధ అవసరాలు, భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు.
ఈ దశలో మరో16 వేల ఎకరాల సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన పక్రియపై ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. మొదటి దశలో ప్రభుత్వ భూమి16 వేల ఎకరాలు సీఆర్డీఏకు ప్రభుత్వం అప్పగించింది. రాజధాని అమరావతి కోసం మొత్తం 50 వేల ఎకరాలు రైతుల నుంచి భూ సమీకరణ చేపట్టాలని ప్రభుత్వం భావించింది. మొదటి దశలో రైతుల నుంచి 34 వేల ఎకరాల సమీకరణ.. రెండో దశలో మరో 16 వేల ఎకరాలపై కసరత్తు చేస్తోంది. త్వరలో ల్యాండ్ పూలింగ్‌కు సంబంధించిన నోటిఫికేషన్‌ను సీఆర్డీఏ విడుదల చేయనుంది. మొత్తం ప్రభుత్వ భూమి, రైతుల వద్ద నుంచి తీసుకున్న భూమితో కలిపి 74 వేల ఎకరాలలో రాజధాని నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టనుంది. రెండో విడత భూ సమీకరణకు సంబంధించి 7 గ్రామాల్లో భూ సేకరణ చేయనుంది. వైకుంఠపురంలో 3,361 ఎకరాలు, పెదమద్దూరులో 1,145 ఎకరాలు, ఎండ్రాయిలో 2,166 ఎకరాలు, కర్లపూడిలో 2,944 ఎకరాలు, వడ్డమానులో 1,913 ఎకరాలు, హరిశ్చంద్రపురంలో 2,418 ఎకరాలు, పెదపరిమిలో 6,513 ఎకరాల భూ సమీకరణకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ప్రభుత్వ అసైన్డ్ భూములతో కలిపి మొత్తం 20, 494 ఎకరాల భూ సేకరణ ద్వారా సీఆర్డీఏ తీసుకోనుంది. రాజధాని విస్తరణలో భాగంగానే మలిదశ భూ సమీకరణ చేపడుతున్నామని మంత్రి నారాయణ తెలిపారు. కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రైల్వే స్టేషన్, స్పోర్ట్స్ సిటీ, విమానాశ్రయం, స్మార్ట్ సిటీ, ఇన్నర్ రింగ్ రోడ్‌కు 16,666 ఎకరాలు సమీకరిస్తున్నట్టు చెప్పారు. ఒలింపిక్స్ నిర్వహించే స్థాయిలో అంతర్జాతీయ క్రీడానగరం నిర్మిస్తామని తెలిపారు. రైతుల అంగీకారంతోనే భూ సమీకరణ చేస్తామని స్పష్టం చేశారు. 5వేల ఎకరాల్లో విమానాశ్రయం నిర్మించనున్నట్టు వివరించారు. గతంలో ఇచ్చిన ప్రయోజనాలనే రైతులకు అందిస్తామని అన్నారు. కొండప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూమి కూడా తీసుకుంటామన్నారు. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ నిర్మిస్తామన్నారు. అమరావతి రైతుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్టు నారాయణ తెలిపారు.

# ఆంధ్రకు ఎల్లప్పుడూ కేంద్ర సహకారం

(మొదటి పేజీ తరువాయి)

చూసుకోవటం బాధ్యత. బ్యాంకులు కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు ఇవ్వడానికే పరిమితం కావొద్దు. దానిని మించి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని సూచించారు. 25 కోట్ల మందిని ఇప్పటి వరకూ దేశంలో దారిద్య్రరేఖ నుంచి బయటకు వచ్చారు. ధృతరగతి ఆస్పిరేషన్స్ కూడా పెద్ద ఎత్తున పెరుగుతున్నాయి.రైతులు దేశానికి పౌష్టికాహారం అందిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి అరటి, తమిళనాడు నుంచి కొబ్బరి ఢిల్లీ , ముంబై లాంటి ప్రాంతాలకు రైళ్లలో తరలుతున్నాయి. అలాగే ఇతర పంటలకూ ఈ తరహా మార్కెటింగ్ సౌలభ్యాలు ఉంటే వారికి ఆర్థిక ప్రయోజనాలు అందుతాయన్నారు. రాయలసీమలో ఉన్న 9 జిల్లాల నుంచి ఉద్యాన ఉత్పత్తులు ఇతర రాష్ట్రాల మార్కెట్ లకు తరలించడానికి బ్యాంకులు సహకరించాలి.కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల రుణం ద్వారా ఇది సరిపోదు. ప్యాకింగ్, కోల్డ్ చెయిన్ లాంటి పరిశ్రమల్ని కూడా ప్రోత్సహించాలని గుర్తుంచుకోండి. భవిష్యత్ ఆలోచనలు, సమీకృత ఐడియాలను బ్యాంకులు కలిగి ఉండాలి.గతంలో మహిళల్ని బీమా ఏజెంటుగా మార్చేందుకు మహిళా సఖి పేరిట కార్యక్రమం ప్రారంభిస్తే అద్భుత ప్రయోజనాలు వచ్చాయి.ఎప్పుడు ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడినా ప్రధాని మోదీ తక్షణం అమోదిస్తారు. విభజన తర్వాత ఇబ్బందులు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తిగా సహకరించాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. క్వాంటం వ్యాలీ, ఏఐ ప్రాజెక్టుల కోసం జిల్లాల్లో ఏఐ శిక్షణ పొందేలా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. కేవలం ఐటీ గురించే కాదు ఆస్ట్రో ఫిజిక్స్ గురించి కూడా కేంద్రం ఆలోచిస్తోంది.. ఏపీ ప్రభుత్వంతో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ సంస్థ ఇవాళ ఒప్పందం చేసుకోవటం సంతోషకరం. ఏడాదిన్నరలో ఏపీ ఫ్యూచరిస్టిక్ కేపిటల్ నగరం అవుతుంది. అమరాతిలో కాస్మోస్ ఎ÷-లానెటోరియం నిర్మించాలని కోరుతున్నా. ఆచార్య నాగార్జునుడు లాంటి శాస్త్రీయ పరిశోధకులు నివసించిన ప్రాంతం ఇదని గుర్తు చేశారు.రేర్ ఎర్త్ మినరల్స్ పై కూడా కేంద్రం ఓ కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఈ రంగంలో కూడా ఏపీ పనిచేయాలని కోరుతున్నానని ఆమె అన్నారు.




## అభివృద్ధి కనిపించేలా కూటమి కృషి

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడి**

పరుగులు తీస్తున్న అభివృద్ధి ప్రజలందరికీ కనిపించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఆర్థిక లావాదేవీల కేంద్రంగా అమరావతి ఫైనాన్షియల్ డిస్టిక్ట్ లో బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేయటం శుభసూచికం అన్నారు. బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలు ఒకే చోట ఉండటం అరుదు. అది అమరావతి సాధించింది. ఈ కేంద్ర కార్యాలయాలన్నీ ఒకే చోట ఉండటం ఆర్థికంగా అందరికీ ప్రయోజనం కూడా అని అన్నారు. రూ.1334 కోట్ల వ్యయంతో ఈ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటవుతున్నాయి. బ్యాంకులు వేస్తున్న ఈ పునాదులు అమరావతి ఆర్థిక భవిష్యత్ నిర్మాణానికి కీలకం. సీఎం చంద్రబాబుపై ఉన్న విశ్వాసంతో రైతులు రాజధాని కోసం భూములు ఇచ్చారని గుర్తు చేశారు. అమరావతి పునర్నిర్మాణం కోసం, పోలవరం కోసం, స్టీల్ ప్లాంట్ కోసం నిధులు ఇచ్చి సహకరించిన కేంద్రానికి ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ ను అడుగడుగునా ఆదుకుంటున్న ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రికి పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

## రాయలసీమకు వృధాజలాలలు తరలిస్తాం

**ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి**

కేంద్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రగతి ఇక అన్‌స్టాపబుల్... ఈ ప్రయాణాన్ని ఇక ఎవరూ ఆపలేరు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ విధ్వంసంతో ఆగిపోయిన రాజధాని నిర్మాణ పనులను ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా పునఃప్రారంభించామని, 2028 నాటికి అద్భుతమైన నగరాన్ని నిర్మించి చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో శుక్రవారం 15 బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

రాజధానిలో ఆర్థిక కార్యకలాపాలను పరుగులు పెట్టించే లక్ష్యంతో రూ.1,334 కోట్ల వ్యయంతో 15 ప్రతిష్ఠాత్మక ఆర్థిక సంస్థలు తమ కార్యాలయాలను ఏర్పాటు చేయడంపై సీఎం హర్షం వ్యక్తం చేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్ఐసీ, కెనరాబ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, నాబార్డ్ వంటి దిగ్గజ సంస్థల రాకతో అమరావతిలో ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ శరవేగంగా రూపుదిద్దుకోనుందని తెలిపారు. ఈ సంస్థల ద్వారా ప్రత్యక్షంగా 6,556 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఈ సంస్థలన్నీ తమ ప్రధాన కార్యాలయాలను ప్రపంచస్థాయి ప్రమాణాలతో, అద్భుతమైన ఆర్కిటెక్చర్‌తో నిర్మించాలని ఆయన కోరారు.అమరావతికి కేవలం ఆర్థిక సంస్థలే కాకుండా ప్రపంచస్థాయి విద్యా, వైజ్ఞానిక సంస్థలు కూడా తరలివస్తున్నాయని చంద్రబాబు తెలిపారు. విట్, ఎస్ఆర్ఎం వంటి విశ్వవిద్యాలయాలతో పాటు, క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కోసం క్వాంటం వ్యాలీ, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ ఆధ్వర్యంలో కాస్మోస్ ప్లానెటోరియం కూడా ఏర్పాటు కానుండటం శుభపరిణామమన్నారు.
మరోవైపు, గోదావరి, కృష్ణా నదుల నుంచి సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని పోలవరం నుంచి నల్లమల సాగర్‌కు అనుసంధానించి రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని ప్రకటించారు. ఈ ప్రాజెక్టుకు పూర్వోదయ పథకం కింద ఉదారంగా నిధులు కేటాయించాలని కేంద్ర ఆర్థిక మంత్రిని కోరారు. 2027 నాటికి పోలవరాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని, కేంద్ర సహకారంతో ఏపీ త్వరలోనే నిలదొక్కుకుని దేశ ప్రగతికి వెన్నెముకగా నిలుస్తుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

# డిప్యూటి సిఎం రాజోలు పర్యటనలో అపరిచిత వ్యక్తి

**అపరిచిత వ్యక్తి వైకాపా నేతగా గుర్తింపు**



అమరావతి, **నవంబర్28ఆంధ్ర ప్రగతి** :ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రాజోలు నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంలో ఒక అపరిచిత వ్యక్తి డిప్యూటీ సీఎం పవన్‌కు చేరువలో సంచరించినట్లు తెలుస్తోంది. ఆ రోజు శంకరగుప్తం డ్రయిన్ మూలంగా దెబ్బతిన్న కొబ్బరి తోటలు పరిశీలిస్తున్న సమయంలో, అధికారులతో సంభాషిస్తున్న సందర్భంలో, ఆ తర్వాత కార్యక్రమంలో సదురు వ్యక్తి పవన్ కళ్యాణ్‌కు సమీపంలో సంచరించారు. అతడు రాజోలు నియోజకవర్గం లోని వైకాపా కార్యకర్త అని డిప్యూటీ సీఎం కార్యాలయానికి సమాచారం అందింది. దీంతో అధికారులు అతని వ్యవహార శైలి, కదలికపై అనుమానం వ్యక్తం చేస్తూ.. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. అతడి కదలికలు, కార్యక్రమానికి జారీ చేసిన పాస్ అతడికి చేరడంపై సందేహాలను ఎస్పీకి వివరించారు. వెంటనే విచారణ చేపట్టి.. తగిన చర్యలు

# దిత్వా తుఫాన్‌తో ఎపిలో వర్షాలు

**అధికారులను అప్రమత్తం చేసిన ప్రభుత్వం**

**ప్రజలకు అందుబాటులో ఉండాలని హోంమంత్రి ఆదేశం**

అమరావతి, **నవంబర్28ఆంధ్ర ప్రగతి**




శ్రీలంకలో మొదలైన దిత్వా తుఫాను ఏపీని తాకే అవకాశం ఉండడంతో ప్రభుత్వం అధికారులను అప్రమత్తం చేసింది. ప్రజలకు మెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తిరుపతి, చిత్తూరు, కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాల అధికారులను హోంమంత్రి వంగలపూడి అనిత అప్రమత్తం చేశారు. మరో రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. శిథిలావస్థ స్థితిలో ఉన్న ఇళ్లలో నివసించే వారిని గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని హోంమంత్రి అన్నారు. ఎక్కడా పాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు. కోస్తా తీరం వెంబడి ఈదురుగాలులు వీస్తాయని సూచనలు చేశారు. ఈ క్రమంలో ప్రమాదకరమైన హోర్డింగ్స్‌ను వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల్లో, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలన్నారు. సోమవారం వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి సూచించారు. రైతాంగం వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హోంమంత్రి అనిత కీలక సూచనలు చేశారు. నైరుతీ బంగాళాఖాతాన్ని ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో దిత్వా తుఫాను కేంద్రీకృతమై ఉంది. ప్రస్తుతానికి ఇది శ్రీలంకకు 80 కిలోమీటర్ల దూరంలో, పుద్దుచ్చేరికి 480 కిలోమీటర్లు, చెన్నైకి 580 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. గడిచిన ఆరుగంటల్లో 8 కిలోమీటర్ల వేగంతో తుఫాను కదులుతోంది. ఈనెల 30 నైరుతీ బంగాళాఖాతం, ఉత్తర తమిళనాడు, పుద్దుచ్చేరి, దక్షిణ కోస్తా తీరాలకు చేరుకునే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. దీని ప్రభావంతో కోస్తా, రాయలసీమలో రేపు, ఎల్లుండి భారీ వర్షాలు నమోదు అయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. మత్స్యకారులు సముద్రంలోకి వెల్లకూడదని, రైతులు వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. రేపు మధ్యాహ్నం నుంచి దిత్వా తుఫాను ప్రభావం కోస్తా జిల్లాల్లో, రాయలసీమలో ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 29 నవంబర్ 2025

# "దిత్వా" తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 28:** బంగాళాఖాతంలో ఏర్పడిన "దిత్వా" వాయుగుండం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వాతావరణ మార్పులు చోటుచేసుకుంటున్నాయని, నంద్యాల జిల్లాలో శనివారం, ఆదివారం, సోమవారం రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా మొక్కజొన్న మరియు వరి పంటల కోత పనులను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని సూచించారు. ఇప్పటికే కోత కోసిన పంటను తార్పాలిన్ షీట్లు వేసి రక్షించుకోవడం, వర్షాకాలంలో తేమకు గురికాకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. పంట దిగుబడిని ఆరుబయట కాకుండా, తప్పనిసరిగా గోడౌన్లలో లేదా భద్రమైన గదుల్లో నిల్వ చేయాలని ఆయన తెలిపారు. వర్షాల సమయంలో ప్రజలు విద్యుత్ తీగలు, చెట్లు, నీటితో నిండిన రహదారులు వద్ద జాగ్రత్తలు పాటించాలని, అవసరమైతే సమీప గ్రామ వాలంటీర్లను, సంబంధిత తహసీల్దార్ లేదా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని జెసి సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం ఎప్పటికప్పుడు సహాయం అందించేలా సిద్ధంగా ఉందని తెలిపారు.

# దిత్వా తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**ఈనెల 29, 30, డిసెంబర్ 1 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం**

**రైతులు కోసిన ధాన్యాన్ని తార్పాలిన్ షీట్లు వేసి రక్షించుకోవాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 28:** బంగాళాఖాతంలో ఏర్పడిన "దిత్వా" వాయుగుండం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వాతావరణ మార్పులు చోటుచేసుకుంటున్నాయని, ఈ ప్రభావం నంద్యాల జిల్లాలో అధికంగా ఉండే అవకాశం ఉందని దీంతో శనివారం, ఆదివారం, సోమవారం 3 రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా మొక్కజొన్న మరియు వరి పంటల కోత పనులను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని సూచించారు. ఇప్పటికే కోత కోసిన పంటను తార్పాలిన్ షీట్లు వేసి రక్షించుకోవడం, వర్షాకాలంలో తేమకు గురికాకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. పంట దిగుబడిని ఆరుబయట కాకుండా, తప్పనిసరిగా గోడౌన్లలో లేదా భద్రమైన గదుల్లో నిల్వ చేసుకోవాలన్నారు. వర్షాల సమయంలో ప్రజలు విద్యుత్ తీగలు, చెట్లు, నీటితో నిండిన రహదారులు వద్ద జాగ్రత్తలు పాటించాలని, అవసరమైతే సమీప గ్రామ వాలంటీర్లను, సంబంధిత తహసీల్దార్ లేదా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం ఎప్పటికప్పుడు సహాయం అందించేలా సిద్ధంగా ఉందని తెలిపారు.

# బనగానపల్లి కొత్త రెవెన్యూ డివిజన్‌గా గెజిట్ విడుదల.

**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 28:** బనగానపల్లిని నూతన రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని 30 రోజుల లోపు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి లిఖితపూర్వకంగా సమర్పించాలని ఆమె సూచించారు. గెజిట్ నోటిఫికేషన్‌ను అన్ని గ్రామ సచివాలయాలు, మండల కార్యాలయాలు మరియు రెవెన్యూ డివిజన్ కేంద్రాలలో ప్రచురించేందుకు చర్యలు తీసుకున్నట్టు కలెక్టర్ పేర్కొన్నారు. అదేవిధంగా, ప్రభుత్వం ఈ నోటిఫికేషన్‌ను తెలుగు మరియు ఇంగ్లీష్ భాషల్లో విడుదల చేసినట్లు కూడా కలెక్టర్ తెలపండి.

# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోలీస్ సంక్షేమ దివస్ ఏర్పాటు.

**- సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ నవంబర్ 28:** పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)" ను నేడు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ నిర్వహించారు.

జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, హెూంగార్డ్స్ వారి యొక్క సమస్యల గురించి ఎస్పీ గారికి తెలియచేసినారు. జిల్లా ఎస్పీ గారు సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలిసికొని వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు.ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ,పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమం ద్వారా సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకోని పరిష్కరిస్తున్నామన్నారు.విధుల్లో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియ చేసినారు.

# ఫ్యూచర్ ఎమ్మెల్యేకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి ఘన సన్మానం.

**యువత, విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలి. -మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా నవంబర్ 28:** భవిష్యత్ మంచి రాజకీయ వ్యవస్థ ఏర్పాటుకు నేటి యువత, విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి పిలుపు నిచ్చారు.

శుక్రవారం మిడ్తూరు మండలం కలమందలపాడు గ్రామం 10వ తరగతి చదువుతున్న డి. మషీరా రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విజయవాడలో జరిగిన పాఠశాల విద్యార్థుల శాసనసభ నమూనా సమావేశంలో పాల్గొని నందికొట్కూరు ఎమ్మెల్యేగా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చాంద్ బాషా, కలమందలపాడు స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ సైశావలి తదితరులు పాల్గొన్నారు.

# వెంటనే వరిధాన్యం సేకరించాలి

**కోత మిషన్లు అందుబాటులోకి తేవాలి -కౌలురైతు సంఘం నేతల డిమాండ్**

**అమరావతి, నవంబర్28ఆంధ్ర ప్రగతి**

రైతుల నుంచి ధాన్యాన్ని వెంటనే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం డిమాండ్ చేసింది. వరి పండే ప్రాంతాల్లో కోతలు చేపట్టేందుకు కోత మిషన్లు అందుబాటులో లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెరిగిన పెట్టుబడులు, మొంథా తుపాను కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు ధాన్యాన్ని నూర్పిడి చేస్తే, 22 శాతం వరకూ తేమ ఉన్నందున ఇంకా ఆరబెట్టాలని రైతు సేవా కేంద్రం సిబ్బంది వెనక్కి పంపుతున్నారని చెప్పారు. ప్రభుత్వ ప్రకటనలకు, వాస్తవ పరిస్థితులకు పొంతన లేదన్నారు. ధాన్యంలో తేమ 22 శాతం ఉంటే మిల్లర్లతో మాట్లాడుకోవాలని, ట్రాన్స్‌పోర్టు ఖర్చులు, కాటా కూలీ రైతే భరించాలని కొందరు సిబ్బంది ఒత్తిడి చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతు సేవా కేంద్రాల్లో సంచులు కూడా అందుబాటులో లేవన్నారు. ఒకవైపు వాతావరణం, మరోవైపు ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగడం వల్ల రైతులు తమ ధాన్యాన్ని తెగనమ్ముకోవాల్సి వస్తుందని వెల్లడించారు. దీంతో మిల్లర్లు రూ.1,770 చెల్లించాల్సిన బస్తాకు రూ.1,300 నుంచి రూ.1,400 మాత్రమే రైతులకు చెల్లిస్తున్నారని తెలిపారు. రైతులను దళారులు ఈ విధంగా దోపిడీ చేస్తున్నా అధికార యంత్రాంగం నిద్ర నటిస్తుందన్నారు. పర్యటనలు, ప్రకటనలు చేస్తే రైతాంగానికి ఊరట కలగదని, తేమ శాతం ఎక్కువగా ఉన్నా నిబంధనలు సడలించి కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గత 10 సంవత్సరాల నుంచి క్లైమ్ చేయని డబ్బు తిరిగి పొందవచ్చు.

**మీ డబ్బు మీ హక్కు కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం. -లీడ్ బ్యాంకు మేనేజర్ రవీంద్ర కుమార్.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 28:** మీ డబ్బు మీ హక్కు కార్యక్రమం ద్వారా గత 10 సంవత్సరాల నుంచి క్లైమ్ చేయని డబ్బు తిరిగి పొందవచ్చునని జిల్లా లేట్ బ్యాంక్ మేనేజర్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు.

శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు మీ డబ్బు మీ హక్కు కార్యక్రమంపై ప్రజలకు ఖాతాదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా లేట్ బ్యాంక్ మేనేజర్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... వివిధ బ్యాంకుల ఖాతాదారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆర్బిఐ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని బ్యాంకులు సమన్వయంతో మీ డబ్బు మీ హక్కు అనే కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. గత 10 సంవత్సరాల నుంచి క్లైమ్ చేయనటువంటి మీ ఖాతాలలో ఉండే డబ్బు రిజర్వ్ బ్యాంకుకు వెళ్లడం జరిగిందన్నారు. మన జిల్లాలో సుమారు 64.59 కోట్ల రూపాయలు 3.19 లక్షల మంది అకౌంటులలో ఉన్నందున ఈ డబ్బు అంతా ఆర్.బి.ఐ లో సేఫ్ గా ఉంది. ఈ డబ్బును మనం తిరిగి ఉపయోగించుకోవడానికి ఆర్బిఐ ఆదేశాల మేరకు మీ డబ్బు మీ హక్కు అనే కార్యక్రమం ద్వారా ఏ బ్యాంకుకు సంబంధించిన ఖాతాదారులకు ఆ బ్యాంకు తరపున స్టాల్స్ ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, డ్వామా, మెప్మా పీడీలు, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ మనోహర్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి, వివిధ బ్యాంకుల ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధారణపై ప్రజలకు అవగాహన కల్పించిన ఆత్మకూరు పోలీస్ అధికారులు.

**సేఫ్టీ ఫస్ట్ హెల్మెట్ మస్ట్" అను నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహణ. హెల్మెట్ ధరించండి - మీ విలువైన ప్రాణాలను కాపాడుకోండి.**

**ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు రోడ్డు ప్రమాదాల నుండి రక్షణకు హెల్మెట్ ధరించడం తప్పనిసరి.**








**ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు క్రైమ్ నవంబర్ 28:** రహదారి ప్రమాదాలను నివారించడం మరియు ప్రమాదాలలో మరణాల రేటు తగ్గించడ,ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు తప్పనిసరిగా హెల్మెట్ దరించేలా చర్యలు తీసుకోవాలన్ననంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు ఆత్మకూరు సబ్ డివిజన్ డి.ఎస్.పి రామంజి నాయక్ ఆద్వర్యంలో ఆత్మకూర్ టౌన్ ఇన్స్పెక్టర్ రాము,ఆత్మకూరు రూరల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి, సబ్ డివిజన్ ఎస్ఐ లు నారాయణరెడ్డి,సురేష్,జయశేఖర్,సురేష్, పిఎస్ఐ శ్రీకాంత్ మరియు సిబ్బంది మరియు ఆత్మకూర్ టౌన్ ప్రజలతో కలిసి మోటార్ సైకిళ్లపై పై అదికారులు పోలీసు సిబ్బంది హెల్మెట్ ధరించి ఆత్మకూరు టౌన్ పోలీసు స్టేషన్ నుండి నంద్యాల టర్నింగ్, ఆర్టీసీ బస్ స్టాండ్,చక్రం హెూటల్ వరకు వెళ్ళి తిరిగి గౌడు సెంటర్ చేరుకోవడం జరిగింది.అనంతరం ప్రజలతో సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు డి.ఎస్.పి రామంజి నాయక్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారే మృత్యువాత పడుతున్నారన్నారు.దీనికి ప్రధాన కారణం అధిక వేగంతో ప్రయాణించడం మరియు హెల్మెట్ దరించకపోవడమేనన్నారు.

ద్విచక్ర వాహనంపై ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తి క్షేమంగా తిరిగి వస్తాడన్న నమ్మకం లేదు. ఇంటి పెద్దదిక్కును కోల్పోతే ఆ భాద ఎలా ఉంటుందో ఒక్క సారి ఆలోచించాలని,రోడ్డు ప్రమాదాలు ఒక్కరినే బలిగొనవు...మొత్తం కుటుంబాన్నే విచ్ఛిన్నం చేస్తాయన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులను నిత్యం కళ్లముందు చూస్తూనే ఉంటాం. నష్టం జరిగిన అనంతరం ఆలోచించే కంటే ముందే జాగ్రత్త పడితే మంచిదన్నారు.

జరిమానాలు, కేసులకు భయపడి చాలా మంది హెల్మెట్‌ను కొంటున్నా..వాటిని వినియోగించడంలో శ్రద్ధ చూపడం లేదన్నారు. వెంట తెచ్చుకుని పోలీసులు కనిపిస్తే ధరించడం, లేదంటే బండి హ్యాండిల్‌కు తగిలించుకోవడం జరుగుతోందన్నారు.హెల్మెట్ ధరించకపోవటంతో ద్విచక్ర వాహన దారులు మృత్యువాత పడుతున్నారన్నారు.

హెల్మెట్ వాడకంతో రోడ్డు ప్రమాదాల బారిన నుండి బయటపడవచ్చునని, కొద్దిపాటి గాయాలతో ప్రాణాలు కాపాడుకోవచ్చునన్నారు. ద్విచక్ర వాహనదారులను రోడ్డు ప్రమాదాల బారి నుండి రక్షించే ప్రయత్నంలో భాగంగా నేడు ఉన్నతాదికారుల ఆదేశాలతో పోలీసు అదికారులు ప్రజలతో కలసి హెల్మెట్ల వాడకంపై ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు.

ఐఎస్ఐ మార్కువున్న తేలికపాటి నాణ్యమైన హెల్మెట్ లను కొనుగోలు చెయ్యాలని, తలకు సరిపడే విధంగా చూసుకోవాలని, తల, మెడ, గడ్డం కింద భాగం వరకు రక్షణ ఇచ్చే విధంగా ఉండాలన్నారు.

మైనర్లకు బైకులు తల్లిదండ్రులు ఇవ్వకూడదని తెలియజేయడమైనది.

ముఖ్యంగా యువత బైకులను అతివేగంగా నడిపి తల్లిదండ్రులకు సోకాన్ని కలిగిస్తున్నారని కాబట్టి ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చేయవద్దని విజ్ఞప్తి చెయ్యడం జరిగింది.

త్రాగి వాహనాలు నడపకూడదని ,ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని,ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యం చేరాలని విజ్ఞప్తి చేశారు.


# వసతిగృహాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం ఇవ్వాలి.

**హాస్టల్ పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి.**

**వసతిగృహాలలో ఎటువంటి సంఘటనలు జరిగినా కఠిన చర్యలు.**

**కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 28:**
వసతిగృహాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సోషల్ వెల్ఫేర్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా వసతి గృహాలలో వసతుల కల్పనపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ....జిల్లాలోని అన్ని వసతి గృహాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులను వార్డెన్ లో తమ కన్నబిడ్డల్లా చూసుకోవాలని ఎటువంటి సంఘటనలు జరిగినా వసతి గృహాల సంక్షేమ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లాలోని వసతి గృహాలకు 28 కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లు మంజూరయ్యాయని ఇవన్నీ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇంకా పాఠశాలలలో, వసతి గృహాలలో జరుగుతున్న భవన నిర్మాణ పనులు కాంపౌండ్ వాల్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి అందుకు సంబంధించిన బిల్లులను ఆర్డబ్ల్యూఎస్ లాగిన్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఇకనుంచి హాస్టల్ లను తరచూ విజిట్ చేయడం జరుగుతుందని వసతి గృహాలలో విద్యార్థుల నుంచి ఎటువంటి అసంతృప్తి




తలెత్తకుండా వార్డెన్లు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తూ విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, సోషల్ వెల్ఫేర్ డిడి చింతామణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 28:**
రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 24 నుంచి 29 వరకు నిర్వహిస్తున్న 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం దొర్నిపాడు మండలం గుండుపాపుల గ్రామం సందర్శించారు. కలెక్టర్ రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వంటి పథకాల లబ్ధి అందుతున్న విధానంపై రైతులు వెంకటేశ్వర్లు, చిన్న దస్తగిరిని వివరాలు అడిగారు. స్పందించిన రైతులు మొదటి విడతలో అన్నదాత సుఖీభవ పథకం కింద రూ. 5,000/- పీఎం కిసాన్ కింద రూ. 2,000/-, రెండో విడతలో మరోసారి అన్నదాత సుఖీభవ పథకం కింద రూ. 5,000/- పీఎం కిసాన్ కింద రూ. 2,000/- వెరసి మొత్తం రూ. 14,000/- తమ ఖాతాల్లో జమ అయ్యాయని కలెక్టర్ కు నివేదించారు. ఇంకా రైతులకు ఎలాంటి మద్దతు అవసరమో తెలుసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. వ్యవసాయ మరియు ఉద్యాన శాఖల ద్వారా లభించే అవకాశాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం, ఎరువుల వినియోగం, ప్రత్యేకంగా యూరియా సరైన విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్తో పాటు కోయిలకుంట్ల వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, దొర్నిపాడు తహసీల్దార్, ఎంపీడీవో, మండల వ్యవసాయ అధికారి, స్థానిక సర్పంచ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# 30న మచిలీపట్నంలో గిరిజన ప్రజా చైతన్య యాత్ర రౌండ్ టేబుల్ సమావేశం.

**గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి. ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్.**

**నంద్యాల జిపిఎస్ కార్యాలయంలో వాల్ పోస్టర్లు ఆవిష్కరణ.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా నవంబర్ 28:**
మచిలీపట్నంలో ఈ నెల 30న నిర్వహించే గిరిజన ప్రజా చైతన్యయాత్ర రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు.
శుక్రవారం నంద్యాల పట్టణంలోని స్థానిక జిపిఎస్ కార్యాలయంలో గిరిజన ప్రచార చైతన్యయాత్ర వాల్పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి ఏళ్లు గడుస్తున్నా కూడు, గూడు లేక గిరిజనులు ఇబ్బంది పడుతున్నార న్నారు. రాష్ట్రంలోని మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించి, గిరిజన హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర




ప్రభుత్వాలు కృషి చేయా ల్సిన అవసరం ఉందన్నారు.
నేటికీ రాష్ట్రంలోనిలక్షలాది మంది గిరిజనులకు రేషన్కార్డు, ఆధార్ కార్డు లేక దుర్భరమైన జీవితాలు గడుపుతున్నా రన్నారు. దీని కారణంగా సంక్షేమ ఫలాలు అం దుకోలేకపోతున్నారన్నారు. భవిష్యత్తులో పునర్విభజన జరుగుతున్న నేపథ్యంలో జిల్లాను యూనిట్గా తీసుకుని రిజర్వేషన్లను అందించాల్సిన అవసరం ఉందన్నారు. జాతి అభ్యున్నతికి ప్రజాచైతన్య యాత్ర కార్యక్రమాన్ని ప్రతి గిరిజన ప్రాంతాల్లో నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గిరిజన ప్రజాసమాఖ్య రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్, గిరిజన విద్యార్థి సమాఖ్య రాయలసీమ జిల్లా అధ్యక్షుడు రవీంద్రా నాయక్, జాయింట్ సెక్రెటరీ బాలనాయక్, రవి నాయక్, పుల్లన్న నాయక్, కటారి కృష్ణ నాయక్, తదితరులు పాల్గొ న్నారు.

# ధర్మాచరణము ద్వారానే వ్యక్తి వికాసము సమాజాభ్యుదయము.

**డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే. -ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు.**






**ఆంధ్ర ప్రగతి అస్పరి నవంబర్ 28:**
ధర్మాచరణం ద్వారానే వ్యక్తి వికాసంతోపాటు సమాజ అభ్యుదయం జరుగుతుందని, ధర్మాచరణమే సర్వాంగీన వికాసానికి కారణభూతమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆస్పరి మండలం, కారుమంచి గ్రామంలోని శ్రీ జ్యోతిమూర్తి శ్రీశ్రీశ్రీ దక్షిణామూర్తి స్వామి ఆశ్రమం నందు గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలతో పాటు గ్రామములో శోభాయాత్రగా నగర సంకీర్తన నిర్వహించారు. మూడు రోజులు పాటు ప్రముఖ రంగస్థల కళాకారుడు పాయసం పెద్ద రంగారెడ్డి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో తితిదే ధర్మ ప్రచారమండలి సభ్యులు న్యాయకంటి భీమిరెడ్డి, సర్పంచ్ సి. లక్ష్మిదేవి కౌలుట్ల, మాజీ జడ్పిటిసి మురళీమోహన్ రెడ్డి, గ్రామ పెద్దలు కె. రవి ప్రకాశ్ రెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, ఈరన్న, రంగయ్య, దేవేంద్ర, రంగస్వామి, సత్యనారాయణ రెడ్డి, గోవిందు, సుధాకర్ స్వామి, హరీష్ గౌడ్, మల్లి గౌడ్, లక్ష్మీదేవి, శ్రీవారి సేవకులు సోమిరెడ్డి, రాధారెడ్డి, అరుణ, లలిత, లక్ష్మి, అనుపమ, శ్రీదేవి నాగరత్నమ్మతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


# మహాత్మా జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతివేడుకలు.

**ఘనంగా నివాళులు అర్పించిన విద్యార్థి యువజన ప్రజాసంఘాలు.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 28:**
నంద్యాల పట్టణంలో పద్మావతి నగర్ ఆర్చ్ వద్ద వున్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘనంగా పూలమాలలతో నివాళులు అర్పించిన విద్యార్థి యువజన ప్రజాసంఘాలు ఈ సందర్భంగా డెమోక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర అధ్యక్షులు షేక్. రియాజ్,రిజర్వేషన్ల పరిరక్షణ సమితి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు పెరుగు శివకృష్ణ యాదవ్, ఎన్టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగసారి సుంకన్న,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల మోహన్ రావు,బిఎస్పీ అసెంబ్లీ ఇన్చార్జ్ అధ్యక్షులు శీను,జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే ప్రసాద్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే గారు అంటరానితనం,కుల వ్యవస్థ, మహిళల పట్ల వివక్ష నిర్మూలనకు ఆయన కృషి చేశారని,మహారాష్ట్ర లో సాంఘిక సంస్కరణ ఉద్యమంలో ముఖ్యమైన వ్యక్తిగా పూలే ను గుర్తించారని భారత దేశంలో మహిళల విద్యకు మార్గదర్శకులుగా నిలిచిన ఘనత పూలేదన్నారు,కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి జ్యోతిరావు పూలే బహుజనుల హక్కుల కోసం ఉద్యమించిన వ్యక్తి పూలే గారని ఆయన అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వర్ధంతిలను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, దాసరి చింతలయ్య,ఆర్.పి.యస్ నంద్యాల జిల్లా యువజన సంఘం అధ్యక్షులు బిజినవేముల శ్రీనివాసులు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పృథ్వీరాజ్ నంద్యాల జిల్లా కన్వీనర్,దస్త గిరిబాబు,బిఎస్పీ సీనియర్ నాయకులు న్యాయవాది, శ్రీనివాసులు, పురుషోత్తం, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు

# అన్నదాత సీడ్స్ లైసెన్స్ ను రద్దు చేయాలి.



**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ నవంబర్ 28:** నకిలీ విత్తనాలను అమ్ముతూ రైతులను మోసం చేస్తున్న ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన అన్నదాత సీడ్స్ అండ్ పెస్టి సైడ్స్ వారి దుకాణం లైసెన్సులు రద్దు చేసి వారిపైన 1966 ప్రకారం యాజమాన్యం పైన క్రిమినల్ కేసు నమోదు చేయాలి.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సాయి కార్యదర్శి కె భాస్కర్ పెద్ద కమ్మలూరు గ్రామానికి చెందిన కడియం ప్రహల్లాదులు పగడాల ధ్రువ కుమార్ అనే ఇద్దరు రైతులు ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన అన్నదాత సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ వారి దగ్గర పోరాజన్ కంపెనీ వారి మాస్టర్ 2244 అనే మొక్కజొన్న రకాన్ని కొనుగోలు చేసి పంట నాటడం జరిగింది. నాటిన తర్వాత మొలక శాతం బాగానే వచ్చింది పైరు 20 రోజుల వరకు బాగానే ఉంది 20 రోజుల తర్వాత మొక్కకు సైడ్ పిలకలు వచ్చి పంట ఎదుగుదల పూర్తిగా ఆగిపోయింది రైతులు అన్నదాత సీడ్స్ వారికి విషయాలు తెలియపరచగా సీడ్ దుకా నం వారు పొలం దగ్గరకు వచ్చి పంటను పరిశీలించి కంపెనీ వారితో పంటలుపరిశలించి అగ్రికల్చర్ వారితో చేను చూపించి వారు చెప్పిన ప్రకారం నష్టపరిహారంచెల్లిస్తామని నష్టపరిహారంరైతులకు చెప్పడం జరిగింది. రుద్రవరం ఏవో పొలంలోనికి వచ్చి పంటను పరిశీలించి ఇలా మొక్కజొన్నకు సైడ్ కిల్లర్స్ రాకూడదు ఇది నకిలీ విత్తనాల వల్లనే జరిగింది. పంట రాదు ఎదుగుదల ఆగిపోతుందని చెప్పి అక్కడి నుండే అన్నదాత సీడ్స్ వారితో కంపెనీ వారితో మాట్లాడడం జరిగింది మాకు రెండు రోజులు గడువు ఇవ్వండి అని ఏవో కు చెప్పి ఏదో ఒక పరిహారం చెల్లిస్తామని మాట ఇచ్చి తరువాత రైతులు అంగడి వారితో సంప్రదించగా మేము కేవలం స్పీడు ప్యాకెట్ ధర మాత్రమే ఇవ్వగలము మాకు ఇలాంటి సంబంధం లేదు నీ ఇష్టం వచ్చిన పని చేసుకోండి మీ దిక్కున్న చోట చెప్పండి అని దురుసుగా మాట్లాడడం సమంజసం కాదని అందువల్లనే గత సోమవారం రోజు జిల్లా కలెక్టర్ కు పీజీఆర్ఎస్ లో ఫిర్యాదు చేయడం జరిగింది మళ్లీ ఈరోజు ఆళ్లగడ్డ ఆళ్లగడ్డ అదనపు జిల్లా జడ్జి గారికి ఫిర్యాదు చేయడం జరిగింది నకిలీ విత్తనాల నమ్ముతూ రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అన్నదాత సీడ్స్ యాజమాన్యం యొక్క లైసెన్స్ రద్దు చేయాలని నకిలీ విత్తనాల చట్టం ప్రకారం వారి పైన క్రిమినల్ కేసు నమోదు చేయాలని, 50 వేలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము.

# మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతికి ఘన నివాళులర్పించిన బీసీ సంఘాల నేతలు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 28:ఽ**
సామాజిక విప్లవకారుడు, కుల వివక్షత, అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు,బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటం చేసిన యోధుడు , మహిళలకు విద్యా అవకాశం కల్పించి సమాజంలోని అసమానతల పైన ఉద్యమించిన గొప్ప సంఘసంస్కర్త శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి సందర్భంగానేడు నంద్యాలలోని స్థానిక



పద్మావతి నగర్లో ఉన్నటువంటి వారి విగ్రహానికి బీసీ సంఘాల నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల రాష్ట్ర నాయకులు జిల్లెల్ల శ్రీరాములు, బోయ పులికొండన్న, రామినేని రాజునాయుడు. మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం, విద్యా విస్తరణ, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు అని అన్నారు. పూలే ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, ప్రతి పౌరుడు ఆయన చూపిన సమాన హక్కుల మార్గంలో నడిస్తేనే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.
సమాజంలో ఉన్న అసమానతలు పోవాలంటే పూలే గారి సిద్ధాంతాలను ఆచరణలో పెట్టడం అత్యవసరమని, ప్రజలందరూ ఆయనకు తగిన గౌరవం చూపే విధంగా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శివశంకర్ , వడ్డె సుబ్బరాయుడు , మహేష్ , నిఖిల్ , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రైడే,ఫ్రైడే సందర్భంగా మలేరియా నివారణ పై ప్రజలకు అవగాహన.

**-జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా మలేరియా సహాయ అధికారి కే.సత్యనారాయణ.**

**- మలేరియా వ్యాధి నివారణ కొరకు సలహాలు సూచనలు తెలియజేశారు. జాగ్రత్త వహిద్దాం - దోమల నుండి కాపాడుకుందాం.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 28:**
నంద్యాల పట్టణంలోని స్థానిక రెండవ వార్డ్ నందు ఫ్ర ఏ ఫ్రైడే సందర్భంగాజిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా మలేరియా సహాయ అధికారి కే.సత్యనారాయణ ఏ.ఎమ్.ఓ,వెంకటేశ్వర రెడ్డి -ఎస్.యు.ఓ ఆధ్వర్యంలో మలేరియా నివారణ కొరకు పలు వార్డులను ప్రజలను అవగాహన చేస్తూ మలేరియా ఏ విధంగా వస్తుంది దానివల్ల ప్రజలు ఎలాంటి ఇబ్బంది పడతారు వాటి నివారణ కొరకు ప్రజలలో దోమ కాటు నిల్వ ఉన్న మురుగునీటిలలో దోమల లార్వాలను ఎలా అరికట్టాలి మురుగు నీటిని నిల్వ ఉంచడం వల్ల కలిగే అనర్థాలు లాంటి వాటి నివారణకు ఇలాంటి చర్యలు చేపట్టాలని తీసుకోవాలని ప్రజలకు జాగ్రత్తలు తెలియజేశారు.
మలేరియా సామాన్యంగా మనకు వచ్చే జ్వరాలు వైరస్ వలస, బ్యాక్టీరియా వలన లేదా పరాన్న జీవుల వలన వస్తాయి. వీటి గురించి మన అవగాహన కలిగి ఉండి తగిన జాగ్రత్తలు వహించినట్లయితే సులభంగా వీటిని నివారించవచ్చు.
ముందుగా మలేరియా గురించి తెలుసుకుందాం..

### ఎలా వస్తుంది..?

ప్లాస్మోడియం అనే పరాన్నజీవి ద్వారా ఇన్ఫెక్ట్ అయిన ఆడ అనాఫిలిస్ అనే దోమ కుట్టడం ద్వారా వస్తుంది. ఈ దోమలు మంచినీరు, మురుగు నీటి నిల్వలలో పెరిగి మలేరియా వ్యాధిని వ్యాప్తి చేస్తాయి. ఈ దోమ వాలినప్పుడు ఏటవాలుగా ఉంటుంది.

### దేనివలన వస్తుంది..?

ప్లాస్మోడియం జాతికి చెందిన నాలుగు రకాల పేరసైట్స్ వలన వస్తుంది
1. ప్లాస్మోడియ వైవాక్స్
2. ప్లాస్మోడియం ఫాల్సిపారం
3. ప్లాస్మోడియం మలేరియా
4. ప్లాస్మోడియం ఓవెల్

మొదటి రెండు రకాల వలన మలేరియా జ్వరం ఎక్కువగా వస్తుంది.

### ఎలా మొదలవుతుంది..?

ఈ పేరసైట్స్ ఉన్న ఆడ అనాఫిలిస్ దోమ కుట్టడం వలన 7 నుండి 10 రోజుల లోపల మలేరియా జ్వరం వస్తుంది.వ్యాధి లక్షణాలు : చలి, వణుకు, ఒళ్ళు నొప్పులతో కూడిన విపరీతమైన జ్వరం రోజు మార్చి రోజు వస్తుంది. చెమటలు ఎక్కువగా పట్టి జ్వరం తగ్గుతుంది. ఈ లక్షణాలు ఉన్నవారు వెంటనే మీ దగ్గరలోని ఆరోగ్య సిబ్బందికి తెలియపరచాలి.

**నిర్ధారణ పరీక్షలు :** ఆర్.డి.టి. కిట్ ద్వారా మరియు రక్తపూత పరీక్ష పద్ధతి ద్వారా మలేరియా వ్యాధి నిర్ధారించబడును. ఆర్.డి.టి. కిట్ ప్రతి ఆశా మరియు మహిళా ఆరోగ్య కార్యకర్త వద్ద ఉంటుంది. వ్యాధిని బట్టి చికిత్స అందిస్తారు.

**చికిత్స :**రక్తపూత పరీక్షలో నిర్ధారించిన ప్లాస్మోడియం రకాన్ని బట్టి వైద్యాధికారి క్రింద చూపిన విధంగా చికిత్స చేస్తారు. ప్లాస్మోడియం వైవాక్స్ అయితే 14 రోజులు ప్లాస్మోడియం ఫ్యాల్సీఫారం అయితే 3 రోజులు సంబంధిత మందులు ఇస్తారు.
ప్లాస్మోడియం ఫ్యాల్సీఫారం విషయంలో మందులు క్రమం తప్పకుండా వాడకపోయినా, సరైన సమయంలో వైద్య సిబ్బంది సలహా తీసుకోకపోయినా మలేరియా జ్వరం తీవ్రస్థాయికి చేరి మెదడుకు వ్యాపించే ప్రమాదం ఉంది.

**నివారణ చర్యలు :**
**ఇంటి లోపల..చేయవలసినవి:** నీరు నిల్వ ఉంచిన తొట్లు మరియు ఇతర పాత్రలు మూసి ఉంచాలి.
ఏ .ఇంటిలో ఉన్న నీటి కుళాయిల వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.
ఏ .శరీరాన్ని పూర్తిగా కప్పివుంచే దుస్తులను ధరించాలి.
ఏ. వారానికి ఒకసారి నీటి తొట్టిలను ఇతర పాత్రలను శుభ్రంగా కడిగి, తుడిచి మరలా నీరు నింపుకోవాలి.
4 దోమ తెరలను తప్పనిసరిగా వాడాలి.
4 సాయంత్రం 5 నుండి 6 గంటల సమయంలో తలుపులు, కిటికీలు మూసిఉంచాలి.
4 మలేరియా సిబ్బందితో సహకరించి ఇంటిలోపల పిచికారి చేయించుకోవాలి.
1 ఇంటిలోపల పనికిరాని చెత్తను ఉంచరాదు.

**చేయకూడనివి:**
మూతలు పెట్టకుండా నీరు నిల్వ ఉంచ రాదు.
సాయంత్రం సమయంలో తలుపులు తెరచి, ఉంచటం.
దోమల మందును పిచికారీ చేసిన తర్వాత గోడలు, తలుపు మూలలు శుభ్రం చేయడం.
వాటర్ ట్యాంక్లు మూతలు తెరిచివుంచడం.
మురుగునీరు చేరకుండా చూసుకోవాలి.
ఏ పనికిరాని చెత్త లేకుండా చూసుకోవాలి.
దోమలు నివారించగల మొక్కలు పెంచుకోవాలి.
ఏ ఇంటి పరిసరాలలో ఫాగింగ్ చేయించుకోవడం.
ఏ కుళాయిల వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.
4 మరుగుదొడ్డి గాలి గొట్టానికి మెష్ ఏర్పరచుకోవాలి.
4 పరిసరాలలో చెత్త వేయడం
ఏ మూతలు లేకుండా నీటిని నిల్వ ఉంచడం
4 నీరు చేరే పనికిరాని వస్తువులు, ఖాళీ డబ్బాలు ఉంచడం. ఇలాంటి జాగ్రత్తలు పాటిస్తూ ప్రజలందరూ కూడా తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ తమ కుటుంబంలోని పిల్లలు పెద్దలు సురక్షితంగా ఉండాలని తద్వారా మన ఇంటి చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలియజేశారు అధికారులు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ - ఏ ఎం ఓ,వెంకటేశ్వర రెడ్డి - ఎస్ యు ఓ,సద్రమ్మ, శేషాద్రి - యూ పి హెచ్ సి,సూపర్వైజర్లు, ఏఎన్ఎం - అరుణ, ఆశా - లక్ష్మీదేవి 2 వార్డు మల్దార్ పేట స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి.


**- మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 28:**ఆధునిక యుగ వైతాళికుడు, సామాజికవేత్త, సంఘసంస్కర్త మహిళ అభ్యుదయానికి కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం కావాలని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ దేశం సుధాకర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ మాబునిస నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు కారు రవికుమార్ వైసీపీ నాయకులు నెరవాటి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్స్ వెంకటసుబ్బయ్య గౌడ్, జాకీర్ హుస్సేన్,వైసీపీ నాయకులు పార్థుడు, సాయిరాం రెడ్డి, నంద్యాల అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు శ్రీనివాసులు, మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ మాట్లాడుతూ.. మహిళ అభ్యుదయానికి మహిళల విద్యకు పాటుపడిన మహనీయుని జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం కావాలని పేర్కొన్నారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేశారని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు. మహిళా విద్యను ప్రోత్సహించి అనేక విద్యాలయాలను స్థాపించి విద్యాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. సమాజంలో విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. నేటి యువత వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## మహాత్మా జ్యోతిభా పూలే 135వ వర్ధంతి.

**ఆంధ్ర ప్రగతి కర్నూలు నవంబర్ 28:**



బడుగు బలహీన వర్గాల ,మహిళల ఆశ జ్యోతి మహాత్మా పూలే వర్ధంతి ని యస్సి,యస్టీ,బీసీ,మైనారిటీ మహిళా ఐక్య వేదిక కర్నూలు జిల్లా స్థానిక మద్దూర్ నగర్ కార్యాలయంలో పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు నంది విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళల పక్షపాతి మహిళ అభ్యున్నతికి కృషి చేసి ,తన భార్యకు చదువు నేర్పించి తన ద్వారా బాలికలకు,మహిళలకు విద్య నేర్పించి,తన భార్య సావిత్రిభాపూలే ని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సమాజంలో చెరగని స్థానాన్ని కల్పించిన మహాత్మా జ్యోతిభా పూలే ని ఆదర్శంగా తీసుకోవాలని ఆమె అన్నారు. స్త్రీలు విద్యావంతులు అయితేనే సామాజిక దూరాచారాలు నమ్మరు అని మొదట 1848లో బాలికల పాఠశాలలు ఏర్పాటు చేసి,మహిళల ,బాలికల చదువు కోసం ఎంతో కృషి చేసిన మహానుభావులు మహాత్మా జ్యోతిభా పూలే అని ఆమె అన్నారు.దిక్కులేని పిల్లలకు,వితంతువుల కోసం అనాథశరణలయాలను ప్రారంభించి,తన భార్య సావిత్రిభా పూలే తో కలిసి స్త్రీ విద్య కోసం విశేష కృషి చేశారని ,1888 మే 11వ తేదీన వేలాది మంది సమక్షంలో మహాత్మా అనే బిరుదును ప్రజలే ఆయనకు ఇచ్చారు.వెనుకబడిన కులాల అభివృద్ధి కోసం జీవితాన్ని అర్పించిన మహాత్మా జ్యోతిభాపూలే 1890 నవంబర్ 28వ తేదీన కన్నుమూశారు.1887జులైలో మహాత్మా తన విలునామాలో బ్రాహ్మణులు కానీ,బ్రాహ్మణ అనుయాయులు కానీ తన మృతదేహాన్ని తాకరదని వాళ్ళ నీడ కూడా తనపై వాలకూడదని ఆయన పేర్కొన్నారని,అంబేద్కర్ సగౌరవంగా తన గురువుగా పేర్కొన్నారని ఇలాంటి మహానుభావుల ఆలోచన,ఆశయాల కృషి చేయాలని ఆమె అన్నారు. బడుగు బలహీన వర్గాల జీవితాలు చదువుతో బాగుపడతాయని వారికి చదువు నేర్పించడమే కాక అనేక సామాజిక మార్పుకోసం ఎంతో కృషిని చేసిన పూలే ని యస్సి,యస్టీ,బీసీ,మైనారిటీ ప్రజలు ఆదర్శంగా తీసుకొని వారి ఆలోచన విధానాన్ని అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక సభ్యులు రేవతి,చిరంజీవమ్మ పాల్గొన్నారు.

## నంద్యాలలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు.

**మహాత్మ పూలే ఆశయాల సాధనకై కృషి చేస్తాం : టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 28:**
సామాజిక సంస్కరణోద్యమ పితామహుడు, మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా నంద్యాల పట్టణంలో శుక్రవారం పద్మావతి నగర్ ఆర్చి దగ్గర ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఘన నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ...
"బడుగు, బలహీన వర్గాల ప్రజలకు విద్య అందించడం కోసం, ముఖ్యంగా మహిళా విద్య కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు ఈ తరానికి, భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయం అన్నారు . కుల వ్యవస్థను, సాంఘిక అసమానతలను రూపుమాపడానికి ఆయన చేసిన కృషి మరువలేనిదని" కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పూలే చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, మహాత్మ పూలే ఆశయాల సాధననే యువత లక్ష్యంగా పెట్టుకోవాలని ఎన్ఎండి ఫయాజ్ పిలుపునిచ్చారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందని పూలే ప్రగాఢంగా నమ్మారని, ఆయన స్ఫూర్తితోనే ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పృథ్వీరాజ్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమ్మరి ప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు , చల్లా గోపాల్ యాదవ్, గోవిందు నాయుడు, కామిని మల్లికార్జున, మధు సాయి , దీపక్ , అక్బర్, షాకీర్, బేగ్, ఓబులేష్ మరియు టిడిపి నాయకులు, బీసీ సామాజిక వర్గాల ప్రముఖులు పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 28:**
మహాత్మ జ్యోతిబాపూలే 135 వ వర్ధంతి సందర్భంగా పద్మావతి నగర్లో విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నంద్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి చింతలయ్య ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు మాట్లాడుతూ ఆ రోజుల్లో సోషల్ మీడియా లేని సమయంలోనే జ్యోతిబాపూలే విద్యతోనే మన బడుగు బలహీన వర్గాల్లో చైతన్యం సాధ్యమని మహిళా విద్య కై పాఠశాలను స్థాపించి సత్యశోధకు సమాజ్ ద్వారా సామాజిక చైతన్యం కోసం పరితపించిన గొప్ప వ్యక్తి అని జ్యోతిబాపూలే గారికి ఘన నివాళులర్పిస్తూ తెలిపారు. జ్యోతిబాపూలే మరియు బిపి మండల్ లాంటి మహనీయుల స్ఫూర్తితో బీసీలంతా ఐక్యతతో ముందుకు సాగి చట్టసభల్లో రిజర్వేషన్లకై పోరాడాలని తద్వారా రాజ్యాధికారం దక్కుతుందని రాజ్యాధికారం ద్వారానే సమాజంలో అసమానతలు తొలగుతాయని సమ సమాజం సాధ్యమని తెలిపారు. బీసీలలో ఐక్యత కోసం జ్యోతిబాపూలే లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అయ్యారని అందుకే ఈ తరం వారు కూడా బాబా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకై ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, మైనార్టీ సీనియర్ నాయకులు అహమ్మద్ హుస్సేన్, జిల్లా ఉపాధ్యక్షులు ఆనందరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పత్తి రైతులపై నిబంధనల కత్తి !



అమరావతి, **నవంబర్28ఆంధ్ర ప్రగతి**
ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు చిత్తవుతున్నారు. రైతులు ఆనందంగా తమ పంటలను అమ్ముకున్నా మన్న భరోసాలో లేరు. ధాన్యం ఏదైనా దైన్యంగానే గడుపుతున్నారు. ముఖ్యంగా తెల్లబంగారం పండిస్తున్న రైతులు తెల్లమొహం వేయాల్సి వస్తోంది. పత్తి కొనుగోలులో రైతులకు సిసిఐ నిబంధనలు తీవ్ర ప్రతిబంధకం గా మారాయి.అమెరికా టారిఫ్ యుద్ధం నేపథ్యంలో భారత రైతుల ప్రయోజనాలను ఎట్టిపరిస్థితుల్లో కాపాడి తీరుతానని ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీ పత్తిపై దిగుమతి సుంకాన్ని 11 శాతం నుంచి సున్నాకు తగ్గించడం రైతుకు చివరి శరాఘాతమైంది. దీని ఫలితంగా అమెరికా, బ్రెజిల్ నుంచి విదేశీ పత్తి వరదలా వచ్చిపడుతుంటే స్వదేశీ పత్తి ధర లేక వెలవెలబోతున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి కొనుగోళ్ల సమస్యపై పూర్తి అలసత్వం చూపుతున్నాయి. సీసీఐ రెండుసార్లు టెండర్లు పెడితే మిల్లుల యాజమాన్యాలు ఎగ్గొట్టాయి. దాంతో విధిలేక మూడోసారి పిలవాల్సి వచ్చింది. వీటన్నిటి ఫలితంగా సిరులు తెస్తుందనుకున్న తెల్ల బంగారం రైతుల నడ్డి విరుస్తోంది. ఆశలు కోల్పోయిన పత్తి రైతులు పంటలను తగులబెడుతున్నారు. అన్నిరకాలుగా ఆశలు అడుగంటడంతో పత్తి రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సి వచ్చింది. ప్రైవేటు వ్యాపారుల మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపే ప్రేమలో లేశమైనా రైతుల మీద చూపితే ఈ పరిస్థితి వచ్చేది కాదు. పత్తి విక్రయానికి అనేక ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఇ-క్రాప్‌లో నమోదు నమోదై ఉండాలి. దీంతోపాటు రైతు సేవా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వద్ద పేరు నమోదు చేసుకోవాలి. సిఎం యాప్, కపాస్ కిసాన్ యాప్‌లో పేర్లు నమోదు చేశాక సమీప కొనుగోలు కేంద్రంలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు పత్తిని తీసుకొని వెళ్లాలి. ఎనిమిది శాతం నుంచి 12 శాతం తేమ ఉంటే మూడు కేజీలు తరుగు పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. 12 శాతం మించి తేమ ఉంటే కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాప్‌లో స్లాట్ బుకింగ్ నిబంధన, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం వల్ల పత్తిని అమ్ముకునేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎకరాకు ఏడు క్వింటాళ్లను మాత్రమే కొనాలన్న నిబంధన రైతులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఎకరాకు గరిష్టంగా 12 నుంచి 15 క్వింటాళ్లు దిగుబడి వచ్చే అవకాశం ఉండగా, మొత్తం దిగుబడిలో సగం కొనుగోలు చేస్తే మిగతా పత్తి ఎక్కడ అమ్ముకోవాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. తేమ శాతం ఎనిమిది నుంచి 12 శాతం వరకు ఉన్నా కనీస మద్దతు ధర రూ.8,110 ఇవ్వడం లేదని రైతులు చెబుతున్నారు. అంతే కంటే ఎక్కువగా తేమ శాతం ఉంటే కొనుగోలు చేయడం లేదు. ఆరబెట్టి తీసుకురావాలని అధికారులు తెగేసి చెప్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతోపాటు ప్రస్తుతం మంచు కురుస్తున్నందున 15 నుంచి 18 శాతం వరకు తేమ శాతం ఉన్నా అనుమతించాలని రైతులు కోరుతున్నారు. ఆరబెట్టుకునేందుకు తగిన స్థలం లేదని చెప్తున్నారు. పత్తి కొనుగోలుకు కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసుకోవాలనే నిబంధనను రద్దు చేయాలని కోరుతున్నారు. ఇలా రైతన్నలను అడుగడుగునా ఇబ్బందులు పెడుతున్నాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటనలతో మభ్య పెట్టడం తప్ప క్షేత్రస్థాయి సమస్యలను పట్టించుకోవడం లేదు.. ఏ సాయం అందకపోయినా, సొంతంగా పెట్టుబడి సమకూర్చుకొని, ఆరుగాలం కష్టపడి పంట పండించి అమ్ముదామని మార్కెట్‌కు పోతే కొనేవారు కరువు. దీని ఫలితంగా అన్నదాతలు, మరీ ముఖ్యంగా పత్తి రైతులుచిత్తవుతున్నారు. మద్దతు ధర అస్థిరంగా ఉండటం, ప్రకటించిన ధర కూడా ఇవ్వకపోవడం రైతులపాలిట శాపంగా మారుతున్నది. ఇటు రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి, అటు కేందప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరి కారణంగా పత్తి రైతు పరిస్థితి అగమ్మగోచరంగా తయారయ్యింది. పత్తి కొనుగోలు విషయంలో రైతులకు అండగా నిలవాల్సిన కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ అడుగడుగునా కొర్రీలు వేస్తున్నది. గతేడాది మద్దతు ధర క్వింటాలుకు రూ.7,521 కాగా రైతుకు దక్కింది రూ.5,500 మాత్రమే. అంటే రూ.2,000 కోత కింద పోయింది. ఈ ఏడాది మద్దతు ధర రూ.8,100కు పెంచినట్టు చెప్తున్నప్పటికీ రైతు చేతికి వచ్చేది రూ.6,000 మాత్రమే. సీసీఐ స్వయంగా మద్దతు ధర పూర్తిగా చెల్లించనప్పుడు ప్రైవేటు వ్యాపారి మాత్రం ఎలా చెల్లిస్తాడని రైతులు వాపోతున్నారు. గతంలో పత్తి కొనుగోళ్లలో జరిగిన అవకతవకల నివారణకు సీసీఐ ప్రవేశపెట్టిన నిబంధనలపై జిన్నింగ్ మిల్లులు తీవ్రంగా ప్రతిఘటిస్తుండటంతో పత్తి కొనుగోళ్లకు అడ్డంకులు ఏర్పడ్డాయి. టెండర్ల పక్రియకు బ్రేకులు పడి పత్తి రైతు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డాడు. ప్రభుత్వాల నిర్లక్ష్యంతో విలవిలలాడుతున్న పత్తి రైతుకు యాప్ రూపంలో మరో గండం వచ్చిపడింది. కపాస్ కిసాన్ యాప్ ద్వారానే కొనుగోళ్లు జరుపుతామని సీసీఐ షరతు పెట్టింది. చాలామంది రైతుల వద్ద ఇప్పటికీ స్మార్ట్ ఫోన్లు లేవు. పైగా రాష్ట్రమంతటా, ముఖ్యంగా పత్తిరైతులు ఎక్కువగా ఉండే ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో సరైన మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులో లేదు. దీంతో రిజిస్ట్రేషన్ నుంచి అమ్మకం దాకా సమస్యలు వెన్నాడాయి. యాప్ కనెక్ట్ కాకపోతే ప్రైవే టు వ్యాపారులే గతి అనే పరిస్థితి నెలకొన్నది. ఈలోగా వానలు, వరదలు ముంచెత్తడంతో పత్తిబేళ్లు తడిసి అసలుకే ఎసరు వస్తున్నది. ఇంకోవైపు ఎకరాకు సగటున 13 క్వింటాళ్లు కొంటామన్న సీసీఐ చివరి నిమిషంలో చెప్పాపెట్టకుండా ఎకరాకు 7 క్వింటాళ్లకు తగ్గించడంతో రైతుల నెత్తిన పిడుగుపడింది. తేమ శాతం ఎక్కువగా ఉందనో, రంగు మారిందనో ఇష్టారాజ్యంగా ధర చెల్లిస్తున్నారు. ఇప్పుడు 12 శాతం ఉంటేనే నాసిరకం అంటూ ధర తగ్గిస్తున్నారు. పంట దిగుబడి సమయంలో, మార్కెట్‌కు తరలించే సమయంలో వర్షాలు, తుఫానులు రావడం తెలిసిందే. తద్వారా తేమశాతం కొంచెం పెరగడమూ సహజమే. ఈ నేపథ్యంలో రైతు పట్ల కనీస సానుభూతితో వ్యవహరించ కుండా కొర్రీలతో చుక్కలు చూపించడం ఏ మాత్రం సమర్థనీయం కాదు. ఇతర రాష్ట్రాల్లోనూ యాప్ కారణంగా పత్తి రైతులు యాతనలు పడ్డారు. పంజాబ్ రైతులైతే ఈ యాప్ తమకొద్దని తిరస్కరించారు.ఈ క్రమంలో దేశంలో పత్తి మార్కెట్ తీవ్రమైన కుదుపులు ఎదుర్కోవడం కారణంగా పత్తి పండింఏ రైతులకు శరాఘాతంగా మారింది. దీనిపై కేంద్రం వెంటనే స్పందించి, దేవీయంగా పత్తి రైతులను ప్రోత్సహించాల్సి ఉంది.

# థర్డ్ వరల్డ్ దేశాల నుంచి వలసల నిషేధం

## అధ్యక్షుడు ట్రంప్ మరో కీలక ప్రకటన



వాషింగ్టన్, **నవంబర్28ఆంధ్ర ప్రగతి** అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం సమీపంలో కాల్పుల ఘటన నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పేద దేశాల నుంచి అగ్రరాజ్యానికి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తామని ప్రకటించారు. దీనిపై ఇప్పటికే అమెరికా యంత్రాంగం చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. మరోవైపు, వలసదారులకు అన్నిరకాల ప్రభుత్వ సబ్సిడీలు, ఫెడరల్ బెనిఫిట్స్‌ను కూడా నిలివేస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అమెరికా సాంకేతికంగా ముందుకెళ్తున్నప్పటికీ.. మన ఇమిగ్రేషన్ విధానం ఆ ప్రయోజనాలను, చాలామంది జీవన పరిస్థితులను దెబ్బతీస్తోంది. అందుకే.. అమెరికా వ్యవస్థ పూర్తిగా కోలుకునేందుకు వీలుగా.. థర్డ్ వరల్డ్ దేశాల నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. జో బైడెన్ ఆటోపెన్‌తో సంతకం చేసిన లక్షల మంది అక్రమ అడ్మిషన్లను రద్దు చేయనున్నట్లు తెలిపారు. అమెరికాకు ఆస్తి కాని లేదా మన దేశాన్ని ప్రేమించని వ్యక్తులను ఇక్కడి నుంచి పంపించేస్తాం. అమెరికాయేతర పౌరులందరికీ ఫెడరల్ ప్రయోజనాలు, సబ్సిడీలను నిలిపివేస్తాం అని అన్నారు. దేశ ప్రశాంతతకు భంగం కలిగించే, మన భద్రతకు ముప్పుగా మారే వారిని బహిష్కరిస్తాం. తిరోగమన వలస విధానంతోనే ఈ లక్ష్యాలను సాధించగలం అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. శ్వేత సౌధానికి రెండు బ్లాకుల దూరంలో బుధవారం మధ్యాహ్నం అమెరికా కాలమానం ప్రకారం కాల్పులు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో నేషనల్ గార్డ్‌కు చెందిన ఓ సభ్యురాలు ప్రాణాలు కోల్పోగా.. మరొకరు గాయపడ్డారు. నిందితుడిని అప్గాన్‌కు చెందిన రెహ్మానుల్లా లకన్‌వాల్‌గా గుర్తించారు. సీఐఏ మద్దతు ఉన్న అప్గాన్ ప్రత్యేక సైనిక విభాగంలో అతడు కొన్నాళ్లు పనిచేసి అమెరికాకు వలస వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ వలసలపై తాజా నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు.. అఫ్గాన్‌తో సహా మరో 18 దేశాలకు చెందిన గ్రీన్ కార్డ్ హోల్డర్స్‌ను అధికారులు సమీక్షించనున్నారు. పేద, అభివృద్ధి అంతగా లేని దేశాలను థర్డ్ వరల్డ్ కంట్రీస్‌గా పిలిచేవారు. దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియాలోని అనేక దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. ప్రస్తుతం వీటిని తక్కువ ఆదాయం కలిగిన దేశాలుగా పేర్కొంటున్నారు. దక్షిణ సూడాన్, సోమాలియా, నైగర్, బుర్కినా ఫాసో, బురుండి, అఎ÷-గానిస్థాన్, మడగాస్కర్, ఇథియోపియా, లైబీరియా, పాకిస్థాన్, సిరియా, ఉగాండా వంటి దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. దీంతో ఇప్పటికే అక్కడ నివాసం ఉంటున్న వారిని వెనక్కి పంపడం ఖాయమని తెలుస్తోంది

# అయ్యప్ప భక్తులకు శుభవార్త


## ఇరుముడితో ప్రయాణానికిఎయిర్‌పోర్ట్ అథారిటీ అనుమతి



న్యూఢిల్లీ, **నవంబర్28ఆంధ్ర ప్రగతి** అయ్యప్ప స్వామి భక్తులకు ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శుభవార్త తెలిపింది. శబరిమలకు వెళ్లే మాలధారులు విమానాల్లో 'ఇరుముడి' తో ప్రయాణించొచ్చని తాజాగా వెల్లడించింది. విమానంలో కొబ్బరికాయలను స్వాములు తమ వెంట తీసుకెళ్లొచ్చని చెప్పింది.అయ్యప్ప స్వాముల నుంచి వచ్చిన వినతుల మేరకు, వారి సౌకర్యార్థం నిబంధనలను సడలించామని ఏఏఐ పేర్కొంది. ఈ నిబంధన అక్టోబర్ 28 శుక్రవారం నుంచి అమల్లోకి వస్తుందని ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వెల్లడించింది. ఈ నిబంధనల సడలింపు అనేది వచ్చే ఏడాది జనవరి 20 వరకు అమలులో ఉంటుందని తెలిపింది. అయ్యప్ప స్వాముల ప్రయాణం సాఫీగా, సేఫ్‌గా జరగడానికి కొబ్బరికాయలను క్యాబిన్?లోకి తీసుకెళ్లే ముందు ఎక్స్ రే, ఎక్స్‌ఎ÷-లోజివ్ ట్రేస్ డిటెక్షన్ (ఈటీడీ), భౌతిక తనిఖీలు ఉంటాయని పేర్కొంది.

# ఢిల్లీ కాలుష్యంపై ప్రణాళిక ఏదీ

## మోడీపై మరోమారు రాహుల్ విమర్శలు -పార్లమెంటులో చర్చిస్తామని వెల్లడి



న్యూఢిల్లీ, **నవంబర్28ఆంధ్ర ప్రగతి** :దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం ముప్పు తిప్పలు పెడుతోంది. స్వచ్ఛమైన గాలి లేక నగర వాసులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. వృద్ధులు, పిల్లల పరిస్థితి అయితే మరీ దయనీయంగా మారింది. అనేక ఆరోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారు. ఇక ప్రజలు బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. ప్రస్తుతం వాతావరణం మరింత దారుణంగా తయారైంది.ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని ఢిల్లీ వాసులు కలిసి తమ గోడు వెళ్లబుచ్చుకున్నారు. ఢిల్లీలో జీవించలేక పోతున్నామని వాపోయారు. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఢిల్లీలో అత్యవసర ఆరోగ్య పరిస్థితిని విధించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఢిల్లీ కాలుష్యంపై చర్చ జరగాల్సిందేనని కోరారు. నేను కలిసిన ప్రతి తల్లి నాకు ఒకటే చెప్పారు. బిడ్డలు విషపూరిత గాలిని పీల్చుకుంటున్నారని. నీరసించి పోవడమే కాకండా భయపడు తున్నారని చెప్పారు. ఆందోళనగా ఉంటున్నారని వాపోయారు. మోడీ జీ.. భారతదేశ పిల్లలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మీరెలా మౌనంగా ఉండగల్గుతున్నారు? మీ ప్రభుత్వానికి ఎందుకు అత్యవసర ప్రణాళిక లేదు. జవాబుదారీతనం లేదా? అంటూ రాహుల్ గాంధీ ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితిని పరిష్కరించడానికి దేశానికి ఒక కార్యాచరణ ప్రణాళిక అవసరమన్నారు. మన పిల్లలు స్వచ్ఛమైన గాలికి అర్హులు- సాకులు, పరధ్యానాలు కాదని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చర్చ జరపాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. డిసెంబర్ 1 నుంచే పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. నవంబర్ 30న ఆల్ పార్టీ మీటింగ్ జరగనుంది.

-----

# ఢిల్లీ పేలుడు కేసులో ఎన్ఐఎ దర్యాప్తు ముమ్మరం

## అల్-ఫలా విశ్వవిద్యాలయానికి డాక్టర్ షాహిన్ -సీన్ రిక్రియేషన్‌తో మూలాలు గుర్తించే యత్నం




న్యూఢిల్లీ, **నవంబర్28ఆంధ్ర ప్రగతి**
: ఢిల్లీ పేలుడు కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ దర్యాప్తు ముమ్మరం గా సాగుతోంది. అన్ని కోణాల్లో దర్యాప్తును విశ్లేషిస్తున్నారు. ఈ క్రమంలో ఫరీదాబాద్ ఉగ్ర కుట్రలో భాగస్వామి అయిన డాక్టర్ షాహిన్ ను జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు సీన్ రీక్రియేషన్ కోసం నిందితులతో సంబంధమున్న అల్-ఫలా విశ్వవిద్యాలయానికి తీసుకువెళ్లారు. ఫరీదాబాద్ మాడ్యూల్ తో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఎన్ఐఏ అధికారులు డాక్టర్ షాహిన్ సహా ఏడుగురిని అరెస్టు చేశారు. తామంతా కలిసి దాదాపు రెండేళ్ల నుంచి అమ్మోనియం నైట్రేట్ వంటి పేలుడు పదార్థాలను సేకరిస్తున్నట్లు ఆమె అంగీకరించింది. వీటిని ఉపయోగించి పాక్‌కు చెందిన జైషే ఉగ్ర సంస్థ కోసం దేశవ్యాప్తంగా దాడులు చేసేందుకు సన్నాహాలు చేసినట్లు తెలిపింది. గురువారం విచారణలో భాగంగా డాక్టర్ షాహిన్ తన భార్య అని సహ నిందితుడు ముజమ్మిల్ షకీల్ పేర్కొన్నట్లు అధికారులు వెల్లడించారు. అల్-ఫలా యూనివర్సిటీ సమీపంలోని మతపరమైన ప్రదేశంలో వారి వివాహం జరిగినట్లు తెలిపాడన్నారు. ఉగ్రకుట్ర దర్యాప్తులో భాగంగా ఈ కేసులో అరెస్టు చేసిన ఏడుగురు నిందితులను లఖ్‌నవూ, కాన్పూర్, సహరన్‌పూర్, ఫరీదాబాద్, జమ్మూకశ్మీర్‌లకు తీసుకువెళ్లనున్నట్లు తెలుస్తోంది. భారత్‌లో జైషే మహిళా బ్రిగేడ్‌ల ఏర్పాటుకు షాహిన్ ఆన్‌లైన్ కోర్సులు ప్రారంభించినట్లు నిఘా వర్గాలు ఇప్పటికే గుర్తించడంతో అల్-ఫలాలోని ఇతర మహిళా వైద్యులను కూడా ఆమె ప్రభావితం చేసి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. యూనివర్సిటీలో ఎవరైనా ఉగ్ర మద్దతుదారులు ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని.. వారిని గుర్తించడానికి నిఘా వర్గాలు పని చేస్తున్నాయన్నారు. అల్-ఫలాలో దర్యాప్తు తర్వాత తదుపరి విచారణ కోసం షాహిన్‌ను లఖ్‌నవూ, కాన్పూర్‌లకు తీసుకువెళ్లనున్నారు.అనుమానితులకు ఆయా ప్రదేశాల్లోని వ్యక్తులతో ఉన్న పరిచయాలు, ఎవరెవరు వారికి సహకరించారు అనే విషయాలను తెలుసుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఉగ్ర నెట్‌వర్క్‌తో మరికొందరు వైద్యులకు కూడా సంబంధాలు ఉండే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఉగ్ర మాడ్యూల్ ఆసుపత్రులు, క్లినిక్‌ల ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తోందని.. సహాయం కోసం విద్యావంతులైన వ్యక్తులను నియమించుకుంటున్నట్లు గుర్తించామన్నారు.

# గంభీర్‌కు మూడు నెలలు డెడ్‌లైన్!!

సౌతాఫ్రికాతో టీమ్‌ఇండియా టెస్టు సిరీస్ వైట్ వాష్ అయిన కారణంగా కోచ్ గౌతమ్ గంభీర్ భవితవ్యంపై అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. గతేడాది ఇదే క్రమంలో స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లోనూ భారత జట్టు వైట్ వాష్‌కు గురయ్యింది. ఇప్పుడు మరోసారి అదే పరిస్థితి రావడంతో గౌతమ్ గంభీర్‌పై బీసీసీఐ సమీక్ష నిర్వహిస్తున్నట్లు సమాచారం. అయితే ఇదే విషయమై కోచ్ గౌతమ్ గంభీర్‌పై తీవ్ర ఒత్తిడి ఉంది. వైట్ బాల్ మ్యాచ్‌ల సమయంలో టీమ్‌ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌లను సమీక్షించాలని బీసీసీఐ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం గౌతమ్ గంభీర్ కోచ్ పదవికి ఎలాంటి ఆటంకం లేదని సమాచారం. దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ తర్వాత టీమ్‌ఇండియాలో బ్యాటింగ్ బలహీనతలు బయటపడ్డాయి. స్పిన్ పిచ్‌లపై ప్రస్తుత బ్యాటింగ్ లైనప్ ఇబ్బందులు పడినట్లు విమర్శలు వస్తున్నాయి. అదే విధంగా గంభీర్ ఇటీవల చేసిన ప్రకటన పట్ల బీసీసీఐ సంతోషంగా లేనట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ప్రస్తుతం అయితే అతని పదవికి ఎలాంటి ఢోకా లేదని తెలుస్తోంది. అయితే, భారత ప్రధాన కోచ్ గంభీర్ వ్యూహాత్మక నిర్ణయాలు %దీజజ×% అధికారులకు అస్సలు నచ్చలేదు. సాయి సుదర్శన్ స్థానంలో కోల్‌కతాలో నంబర్ 3 స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ని నియమించాలని గంభీర్ నిర్ణయం ఇప్పుడు వివాదాస్పదమైంది. సుదర్శన్, కరుణ్ నాయర్, సర్ఫరాజ్ ఖాన్ వంటి ఆటగాళ్లను స్పష్టమైన కారణం లేకుండా జట్టులో మార్పులు చేసినట్లు తేలింది. దక్షిణాఫ్రికాతో జరిగిన రెండవ, చివరి టెస్ట్ కోసం గాయపడిన శుభ్‌మన్ గిల్ స్థానంలో సర్ఫరాజ్, కరుణ్, రుతురాజ్ గైక్వాడ్‌లను తీసుకోవాలని సూచించారని చెబుతున్నారు. కానీ గౌతమ్ గంభీర్ దేవ్‌దత్



పడిక్కల్ వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే ఎడమచేతి వాటం ఉన్న జట్టులో పడిక్కల్‌ను చేర్చడం వల్ల చివరికి జట్టు నిర్వహణ ధ్రువ్ జురెల్‌ను 4వ స్థానంలో ఉంచింది. నితీష్ కుమార్ రెడ్డి ప్లేయింగ్ %శ×%లోకి తిరిగి వచ్చారు. నితీష్ ఆడిన మూడు టెస్ట్‌లలో అతని పాత్ర అస్పష్టంగానే ఉంది. అయితే కోచ్ గౌతమ్ గంభీర్ భవితవ్యం మాత్రం రాబోయే టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీ ఫలితంపై ఆధారపడి ఉంటుందని మాత్రం స్పష్టంగా తెలుస్తోంది. కోచ్ గంభీర్ సహా చీఫ్ సెలెక్టర్ అగార్కర్ నుండి వ్యూహాత్మక తప్పిదాలు, పేలవమైన ప్రణాళికకు మార్పు కోసం డిమాండ్స్ వస్తున్నాయి. 2026 ఐసీసీ టీ20 ప్రపంచ కప్ అనుకున్నట్లుగా జరగకపోతే.. గౌతమ్ గంభీర్, అజిత్ అగార్కర్ ఇద్దరూ ఉద్వాసనకు గురయ్యే అవకాశం ఉందని అనేక మీడియా నివేదికలు నివేదించాయి. వచ్చే ఏడాది జరగనున్న టీ20 ప్రపంచకప్ టోర్నీని భారత్, శ్రీలంక వేదికగా నిర్వహించనున్నారు.

# ప్రధానితో భారత అంధుల క్రికెట్ జట్టు



టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత అంధుల క్రికెట్ జట్టు గురువారం ప్రధాని నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలుసుకుంది. ప్రపంచకప్ విజేతగా నిలిచిన భారత జట్టును ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేకంగా అభినందించారు. ఆటోగ్రాఫ్స్ చేసిన బ్యాట్‌ను ఈ సందర్భంగా భారత్ బృందం ప్రధానికి బహుమతిగా అందజేసింది.జట్టు సభ్యులకు ప్రధాని స్వీట్లు తినిపించడంతో పాటు ఆటోగ్రాఫ్‌లు ఇచ్చారు. ఆరు దేశాలు పోటీపడిన ప్రపంచకప్‌లో ఫైనల్లో నేపాల్‌ను ఓడించి భారత్ ఛాంపియన్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ జట్టుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దీపిక సారథ్యం వహించింది. సత్యసాయి జిల్లా అమరాపురం మండలం తంభాలట్టికి చెందిన దీపిక.. ప్రపంచకప్ విజయంతో ప్రధానిని కలుసుకుంది. తమ జట్టు సాధించిన ట్రోఫీని ప్రధాని నరేంద్ర మోదీకి చూపించింది.ఈ సందర్భంగా సుమారు 45 నిమిషాల పాటు జరిగిన ఇష్టాగోష్ఠిలో దీపిక, పాడేరు యువ క్రికెటర్ కరుణ కుమారి.. మోదీతో మాట్లాడారు. దీపిక పాటలు బాగా పాడుతుందని తెలిసి ఆమెను మోదీ ఒక పాట పాడాలని కోరారు. దాంతో దీపిక శివుని భక్తి గీతం పాడగా.. ఆమెను మోదీ అభినందించారు. కొన్ని క్రికెట్ బంతులపై జట్టు సభ్యులు మోదీ సంతకాలు తీసుకున్నారు.

# వన్డే సిరీస్‌కు సిద్ధమైన టీమ్‌ఇండియా

**సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్**

**నవంబర్ 30న రాంచీ వేదికగా తొలి వన్డే**

**బరిలో దిగనున్న రోహిత్ శర్మ, కోహ్లీ**

**సచిన్, ద్రవిడ్ రికార్డుపై ఇరువురి కన్ను!**

సౌతాఫ్రికాతో వన్డే సిరీస్ ఆడేందుకు టీమ్‌ఇండియా సిద్ధమైంది. ఈ సిరీస్‌లో మూడు వన్డేలు ఆడాల్సి ఉంది. ఇందులో భాగంగా ఆదివారం (నవంబర్ 30) రాంచీ వేదికగా తొలి వన్డే మ్యాచ్ ఉంది. ఈ మ్యాచ్‌లో సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ బరిలో దిగనున్నారు. ఈ క్రమంలో అభిమానుల అందరి దృష్టి వాళ్లపైనే ఉంది. ఈ స్టార్లిద్దరూ ఈ సిరీస్‌లో ఏ రికార్డులు నెలకొల్పుతారా అని ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో రో–కో తొలి మ్యాచ్‌లోనే ఓ అరుదైన ఘనత దక్కించుకోనున్నారు. భారత క్రికెట్‌లో దిగ్గజాలు సచిన్ తెందుల్కర్, రాహుల్ ద్రవిడ్ అనేక మ్యాచ్‌ల్లో జట్టును గెలిపించారు. ఈ ఇద్దరూ జట్టు తరఫున అనేక భారీ భాగస్వామ్యాలు నెలకొల్పారు. అంతర్జాతీయ క్రికెట్‌లో వీరిద్దరూ జోడీగా భారత్ తరఫున 391 మ్యాచ్‌లు ఆడారు. వీళ్లిద్దరి తర్వాత రోహిత్– విరాట్ జోడీ అత్యంత సక్సెస్‌ఫుల్ జోడీగా పేరుతెచ్చుకుంది. సచిన్– ద్రవిడ్ రిటైరైన తర్వాత రో–కో జోడీనే టీమ్‌ఇండియాకు వెన్నుముకలా నిలబడింది. ఈ ఇద్దరూ అనేక మ్యాచ్‌ల్లో కీలక ఇన్నింగ్స్ ఆడి భారత్‌ను గెలిపించారు. అయితే టీమ్‌ఇండియా క్రికెట్ చరిత్రలో రోహిత్ శర్మ, కోహ్లీ జోడీ కూడా ఇప్పటిదాకా 391 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడారు. రాంచీ వన్డేలో ఈ ఇద్దరూ క్రీజులో ఉంటే చాలు వీళ్ల మ్యాచ్‌ల సంఖ్య 392 అవుతుంది. దీంతో సచిన్– ద్రవిడ్ రికార్డ్ బ్రేక్ అవుతుంది. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ చరిత్రలో మరే ఇతర జోడీ కూడా



ఇన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడలేదు. ఇక ప్రస్తుతం యాక్టీవ్‌గా ఉన్న ప్లేయర్లలో విరాట్ – రవీంద్ర జడేజా ఇప్పటివరకు టీమ్‌ఇండియా తరఫున 309 అంతర్జాతీయ మ్యాచుల్లో జోడీగా ఆడారు. తొలి వన్డే కోసం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇప్పటికే రాంచీకి చేరుకున్నారు. నెట్స్‌లో ప్రాక్టీస్ కూడా మొదలు పెట్టేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గతనెల ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌లో అదరగొట్టినట్లే, సౌతాఫ్రికాపై కూడా రఫ్ఫాడించాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. కాగా, రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయపడడంతో ఈ సిరీస్‌లో కే ఎల్ రాహుల్ భారత్‌కు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ వన్డేకు యంగ్ ప్లేయర్లు తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్, ధ్రువ్ జురెల్ ఎంపికయ్యారు. ఇక రోహిత్ శర్మతో కలిసి యశస్వీ జైస్వాల్ ఇన్నింగ్స్‌ను ఆరంభించే అవకాశాలు ఉన్నాయి. సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌కు భారత్ జట్టు రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, కేఎల్ రాహుల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిధ్ కృష్ణ, అర్షదీప్ సింగ్, ధ్రువ్ జురెల్

# మంధాన తండ్రి కోలుకోగానే పలాశ్‌తో వివాహం

**• పలాశ్ తల్లి అమిత ముచ్చల్ వెల్లడి**

టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన– పలాశ్ ముచ్చల్ పెళ్లిపై గందరగోళం నెలకొంది. ఈనెల 23న ఈ పెళ్లి జరగాల్సి ఉండగా, ఆ రోజు స్మృతి తండ్రి శ్రీనివాస్ అనారోగ్యానికి గురవ్వడంతో వాయిదా పడింది. ఆ తర్వాత వరుడు పలాశ్ కూడా అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరడం, అతడు ఇంకో అమ్మాయితో క్లోజ్ ఎఫైర్స్ ఉన్నాయని ఆరోపణలు ఎదుర్కోవడంతో అభిమానులు కన్ఫ్యూజన్‌కు గురయ్యారు. దీంతో వీళ్ల పెళ్లి గురించి ఆందోళన నెలకొంది. తాజాగా దీనిపై పలాశ్ తల్లి అమిత ముచ్చల్ స్పందించారు. స్మృతి– పలాశ్ పెళ్లి వ్యవహారంలో అనేక రూమర్స్ వస్తున్న వేళ వరుడి తల్లి అమిత ఈ సస్పెన్స్‌కు తెరదించారు. అతి త్వరలోనే వాళ్ల పెళ్లి జరుగుతుందని క్లారిటీ ఇచ్చారు. స్మృతి తండ్రితో పలాశ్‌కు మంచి అనుబంధం ఉందని అందుకే తాము పెళ్లి వాయిదా వేసుకున్నట్లు చెప్పారు. ఆయన పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా ఇంటికి వచ్చిన తర్వాత పెళ్లి ఉంటుందని తెలిపారు. పెళ్లి వేడుకలకు కుటుంబ సభ్యులంతా మానసికంగా, శారీరకంగా రెడీగా ఉండాలని పలాశ్ కోరుకుంటున్నట్లు ఆమె వివరించారు. స్మృతి తండ్రి ఆరోగ్యం పట్ల తమ కుమారుడికి ఉన్న శ్రద్ధ గౌరవాన్ని ప్రదర్శిస్తుందని, తాను ఫ్యామిలీకి ఎంత ప్రాధాన్యం ఇస్తున్నాడో తెలుపుతుందని చెప్పారు.'మంధాన తండ్రి కోలుకోగానే స్మృతి– పలాశ్ వివాహం ఉంటుంది. ఆమెను తన భార్యగా ఇంటికి తీసుకొచ్చేందుకు పలాశ్ అన్ని ఏర్పాట్లు చేసుకున్నాడు. మేం కూడా వాళ్లకు స్వాగతం పలికేందుకు ఉత్సాహంగా ఉన్నాం. ఆ స్పెషల్ డే కోసం వాళ్లిద్దరూ ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం అంతా బాగానే ఉంది. త్వరలోనే ఇరుకుటుంబాలు, సన్నిహితుల సమక్షంలో స్మృతి– పలాశ్ పెళ్లి గ్రాండ్‌గా జరుగుతుంది' అని అమిత పేర్కొన్నారు.మహారాష్ట్ర సాంగ్లీలో ఓ ఫామ్‌హౌస్‌లో స్మృతి– పలాశ్ పెళ్లి వేడుకలు, సంగీత్,



హల్దీ, మెహందీ ఈవెంట్లు గతవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు మహిళా క్రికెటర్లు హాజరై సందడి చేశారు. కాబోయే భర్త పలాశ్‌తో స్మృతి డ్యాన్స్ స్టెప్పులు వేసింది. ఈ వేడుకలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఆమె స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. అవి వైరల్ అయ్యాయి. అయితే తండ్రి అనారోగ్యం పాలవ్వడం, పెళ్లి పోస్ట్‌పోన్ కావడంతో ఆమె ఈ వేడుకలు సంబంధించిన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియా నుంచి తొలగించింది. చాటింగ్ స్క్రీన్‌షాట్లు వైరల్‌ఆ తర్వాత స్మృతిని కించపరుస్తూ పలాశ్ ఇంకో అమ్మాయితో చాట్ చేస్తున్నట్లు ఆరోపిస్తున్న చాటింగ్ స్క్రీన్ షాట్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో అతడు స్మృతిని చీట్ చేస్తున్నాడంటూ నెటిజన్లు కామెంట్ చేశారు. కానీ దీనిపై ఇరు కుటుంబాలు కూడా స్పందించలేదు.స్మృతి పెళ్లి వాయిదా పడడంతో ఆమె స్నేహితురాలు, క్రికెటర్ జెమీమా రోడ్రిగ్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్‌బాష్ లీగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది. ఈ విషయాన్ని బ్రిస్బేన్ హీట్ జట్టు వెల్లడించింది. ప్రస్తుత పరిస్థితుల్లో స్మృతికి మద్దతుగా ఉండేందుకు ఆమె బిగ్‌బాష్‌లో ఆడడం లేదు.

# భారత్ , శ్రీలంక టీ20 సిరీస్‌కు షెడ్యూల్ ప్రకటించిన బీసీసీఐ



నవంబర్ 2న విశ్వవిజేతలుగా నిలిచిన భారత మహిళల క్రికెట్, ఇక వచ్చే ఏడాది జరగనున్న టీ20 వరల్డ్‌కప్‌పై కన్నేసింది. ఈ క్రమంలోనే భారత్ మహిళల జట్టు మళ్లీ ఎప్పుడు బరిలోకి దిగుతుంది. ఎవరితో ఏ సిరీస్‌లో ఆడనుందో అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వచ్చే నెల భారత్ మహిళల జట్టు, శ్రీలంకతో టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ కోసం శ్రీలంక మహిళల క్రికెట్ జట్టు భారత్ పర్యటనకు రానుంది. ఈ టూర్‌లో 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఉండనుంది. ఈ సిరీస్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోనే టీమ్‌ఇండియా బరిలోకి దిగనుంది. తాజాగా బీసీసీఐ ఈ సిరీస్ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఇందులో రెండు మ్యాచ్‌లు తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ విశాఖపట్టణం వేదికగా జరగనుండడం లోకల్ ఫ్యాన్స్‌కు కిక్ ఇచ్చే విషయం. ఇక త్వరలోనే ఈ సిరీస్‌కు సంబంధించిన జట్టును కూడా బీసీసీఐ ప్రకటించే ఛాన్స్ ఉంది.డిసెంబర్ 21న ఈ సిరీస్ ప్రారంభం కానుంది. తొలి రెండు మ్యాచ్‌లు డిసెంబర్ 21, 23 తేదీలలో విశాఖపట్నంలో జరుగుతాయి. దీని తర్వాత డిసెంబర్ 26, 28, 30 తేదీలలో తిరువనంతపురంలో చివరి మూడు టీ20 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ సిరీస్‌తో మరోసారి అభిమానులకు టీమ్‌ఇండియా మహిళా క్రీడాకారుల ఆటను చూసే అవకాశం ఉంది.శ్రీలంకపై భారత్‌కు మంచి రికార్డు ఉంది. ఇప్పటిదాకా ఇరుజట్ల మధ్య 26 మ్యాచ్‌లు జరగ్గా అందులో భారత్ 20 విజయాలతో సూపర్ ట్రాక్ రికార్డును కలిగి ఉంది. శ్రీలంక చివరిసారిగా భారత్‌ను 2014లో ఓడించింది. ఇక రీసెంట్‌గా వరల్డ్‌కప్ నెగ్గిన జోష్‌లో ఉన్న టీమ్‌ఇండియా, స్వదేశంలో జరగనున్న ఈ సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలని అభిమానులు ఆశిస్తున్నారు.కాగా, ఈ సిరీస్ వచ్చే ఏడాది జరగనున్న మహిళల టీ20 వరల్డ్‌కప్‌నకు సన్నద్ధంగా ఉపయోగపడుతుంది. 2026 జూన్ 12న పొట్టి కప్ టోర్నీ ప్రారంభం కానుంది. ఈ ఈవెంట్‌కు ఇంగ్లాండ్ ఆతిథ్యం ఇవ్వనుంది.

# ఉప్పల్‌లో టీ20 మ్యాచ్‌లకు ఫ్రీ ఎంట్రీ!



ప్రతిష్ఠాత్మక దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా హైదరాబాద్, ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో గ్రూప్–సీ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇప్పటికే నాలుగు మ్యాచ్‌లు పూర్తి కాగా.. మరో 10 మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. అయితే ఈ మ్యాచ్‌లు చూసేందుకు ప్రేక్షకులకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) ఫ్రీ ఎంట్రీ కల్పించింది. ఈ అవకాశాన్ని క్రికెట్ అభిమానులు ఉపయోగించుకోవాలని హెచ్‌సీఏ పేర్కొంది.ఫ్రీగా మ్యాచ్‌లు చూడాలనుకునేవారు గేట్ నెంబర్ 3 నుంచి స్టేడియంలోకి ఉచితంగా వెళ్లవచ్చు. నవంబర్ 26న ఈ టోర్నీ ప్రారంభం కాగా.. ఉప్పల్ స్టేడియం వేదికగా నాలుగు మ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఈ టోర్నీలో దేశవాళీతో పాటు వెటరన్ స్టార్ క్రికెటర్లు బరిలోకి దిగుతున్నారు. బరోడా తరఫున హార్దిక్ పాండ్యా బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. అతన్ని చూసే అవకాశం ప్రేక్షకులకు దక్కుతుంది.ఫ్రీగా మ్యాచ్‌లు చూడాలనుకునేవారు గేట్ నెంబర్ 3 నుంచి స్టేడియంలోకి ఉచితంగా వెళ్లవచ్చు. నవంబర్ 26న ఈ టోర్నీ ప్రారంభం కాగా.. ఉప్పల్ స్టేడియం వేదికగా నాలుగు మ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఈ టోర్నీలో దేశవాళీతో పాటు వెటరన్ స్టార్ క్రికెటర్లు బరిలోకి దిగుతున్నారు. బరోడా తరఫున హార్దిక్ పాండ్యా బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. అతన్ని చూసే అవకాశం ప్రేక్షకులకు దక్కుతుంది.

# నేనే చరిత్ర.. నాదే ఆ చరిత్ర..

## అఖండ 2 ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో బాలకృష్ణ పవర్‌ఫుల్ స్పీచ్



**బాలయ్యతో సినిమా అంటే టెన్త్ పరీక్షలు రాసినట్లేనన్న తమన్**

**బోయపాటి వల్లే నా కెరీర్ మారిందన్న ఆది పినిశెట్టి**

**డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా అఖండ తాండవం విడుదల**



చరిత్రలో చాలామంది ఉంటారు. కానీ, చరిత్రను తిరగరాసి మళ్లీ చరిత్ర సృష్టించే వాడు ఒక్కడే ఉంటాడు. నేనే చరిత్ర.. నాదే ఆ చరిత్ర అని నందమూరి బాలకృష్ణ ఇటీవల మొదలైన 'ఎన్‌బీకే 111' సినిమాలోని డైలాగ్ చెప్పి అభిమానుల్ని ఉర్రూతలూగించారు. 'అఖండ'కు సీక్వెల్‌గా బోయపాటి శ్రీను తెరకెక్కించిన చిత్రం 'అఖండ 2'. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో సంయుక్త కథానాయిక, ఆది పినిశెట్టి విలన్‌గా కనిపిస్తారు. కైతలాపూర్‌లో శుక్రవారం రాత్రి 'అఖండ 2: తాండవం' ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిగింది. ఈ సందర్భంగా ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేశారు బాలకృష్ణ మాట్లాడుతూ ్దేశాన్ని రక్షించేందుకు సైనికులు ఉంటే ధర్మాన్ని కాపాడేందుకు అఘోరాలు, స్వాములు ఉన్నారు. బాలకృష్ణ సినిమా అంటే ఉగాది పచ్చడి లాంటిది. అందులో అన్నీ రకాల రుచులు ఉంటాయి. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇటీవల ఉత్తరప్రదేశ్ వెళ్లాం. సీఎం యోగి ఆదిత్యనాథ్ ట్రైలర్ చూశారు. అది నచ్చడంతో వేరే ప్రచార కంటెంట్ కూడా వీక్షించారు. 'సనాతన ధర్మం గురించి బాగా చెప్పారు' అని మమ్మల్ని అభినందించారు. లాక్‌డౌన్ తర్వాత విడుదలైన తొలి సినిమా 'అఖండ' పెద్ద విజయం సాధించింది. దానికి సీక్వెల్‌గా వస్తున్న ్అఖండ 2' మరో స్థాయిలో ఉంటుంది. నేను, బోయపాటి శ్రీను సినిమా చేయాలనుకుంటే దానిపై ఓ మూడు నిమిషాలు మాట్లాడుకుంటామంతే! ఆ మాటల తర్వాత రంగంలోకి దిగిపోతాం. నటన అంటే మరో ఆత్మలోకి ప్రవేశించడం. నేను పాదరసం లాంటి వాడిని. ఏ ఛాలెంజ్‌కైనా నేను రెడీ! ఒకే పనితో నేను సంతృప్తి చెందను. అందుకే నటుడిగానే కాకుండా, ఎమ్మెల్యేగా, బసవతారకం హాస్పిటల్ ఛైర్మన్‌గా ముందుకెళ్తున్నా' అని అన్నారు



# స్పిరిట్ షూట్‌లో ప్రభాస్ బిజీ

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా చిత్రం 'స్పిరిట్' షూటింగ్ మొదలైంది.స్పిరిట్' కోసం రంగంలోకి దిగారు కథానాయకుడు ప్రభాస్. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ముస్తాబవుతున్న బహుభాషా చిత్రమిది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ సిరీస్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. త్రిప్తి దిమ్రి కథానాయిక. ఇటీవలే లాంఛనంగా మొదలైన ఈ సినిమా హైదరాబాద్‌లో రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభించుకుంది. దీనికోసం ప్రభాస్ గురువారం సెట్‌లోకి అడుగు పెట్టారు. ప్రస్తుతం ఆయనపై ఓ భారీ పోరాట ఘట్టాన్ని తెరకెక్కిస్తున్నట్లు తెలిసింది. ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఓ భారీ సెట్‌లో ఈ షూట్ నిర్విరామంగా కొనసాగనుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల్ని అలరించడమే లక్ష్యంగా భారీ హంగులతో యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందనుంది. ప్రభాస్ ఇందులో శక్తిమంతమైన ఐపీఎస్ అధికారిగా సరికొత్త లుక్‌తో కనువిందు చేయనున్నారు. దీనికి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. హీరో ప్రభాస్ శుక్రవారం నుంచి నేరుగా 'స్పిరిట్' సెట్స్‌లో జాయిన్ అయ్యారు. ప్రభాస్ తన షెడ్యూల్‌లో భాగంగా డిసెంబర్ నెలాఖరు వరకు హైదరాబాద్‌లో తన పాత్రకు సంబంధించిన సన్నివేశాలను పూర్తి చేయనున్నారు. ఈ షెడ్యూల్ పూర్తయిన తర్వాత, చిత్ర బృందం న్యూ ఇయర్ విరామం తీసుకోనుంది. కొత్త సంవత్సరం ప్రారంభంలోనే 'స్పిరిట్' చిత్ర యూనిట్ అంతా విదేశాలకు పయనం కానుంది. సినిమా రెండో షెడ్యూల్ వచ్చే ఏడాది ప్రారంభంలో మెక్సికోలో మొదలుకానుంది. మెక్సికోలో చిత్రీకరించే సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయని తెలుస్తోంది. సందీప్ రెడ్డి వంగా తనదైన మార్కుతో ఈ చిత్రాన్ని ఎలా రూపొందిస్తారనే దానిపై ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి.

# భారీ అంచనాల మధ్య 5న వస్తోన్న దురంధర్




బాహుబలి, పుష్ప2 లాంటి భారీ సినిమాల దెబ్బకి బాలీవుడ్ కూడా పూర్తిగా మారిపోయింది. ఇప్పటి దాకా లవ్ రొమాంటిక్ ఎంటర్ టైనర్స్ తో ఆకట్టుకున్న రణవీర్ సింగ్ కూడా ఇప్పుడు భారీ యాక్షన్ వైపు టర్న్ తీసుకుని,'ధురంధర్'అనే మాస్ యాక్షన్ థ్రిల్లర్ తో వస్తున్నాడు. రణ్‌వీర్ సింగ్, సారా అర్జున్ కాంబినేషన్ లో డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వస్తోంది దురంధర్. ట్రూ ఇన్సిడెంట్స్ ఆధారంగా రూపొందించబడిన ఈ సినిమాను 'ఉరి' దర్శకుడు ఆదిత్య ధర్ 250 కోట్ల భారీ బడ్జెట్ తో తెరకెక్కించాడు. ఇప్పటి కే రిలీజ్ అయిన ట్రయిలర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంది. బి-టౌన్‌లో ఇప్పుడు పెద్ద చర్చ నడుస్తోంది. ఈ సినిమా మేజర్ మోహిత్ శర్మ బయోపిక్ అని రూమర్స్ రావడంతో దర్శకుడు క్లారిటీ ఇస్తూ 'మోహిత్ శర్మ త్యాగం గొప్పది కానీ దానికి దురంధర్‌కి సంబంధం లేదు. టైమ్ వచ్చాక ఆయన బయోపిక్‌ను గొప్పగా చేస్తాం అని అన్నారు. ఇదిలా ఉండగా ఈ సినిమా 3 గంటల 32 నిమిషాల రన్‌టైమ్ తో వస్తోంది. దాంతో దురంధర్ కూడా ఇండియా లాంగెస్ట్ రన్‌టైమ్ మూవీస్ లిస్ట్‌లోకి ఎంటర్ అవుతుంది. పాన్ ఇండియా వేవ్‌లో భాగంగా ఆర్‌ఆర్‌ఆర్, పుష్ప 2, కల్కి, బాహుబలి ఎపిక్ లాంటి సినిమాలు లాంగ్ రన్‌టైమ్ తోనే రిలీజ్ అయ్యాయి. పాన్ వరల్డ్ హైప్ తో వచ్చి ఘన విజయం సాధించాయి కూడా. ఈ నేపథ్యంలో బాలీవుడ్ కూడా ఆ రూట్లో అడుగు వేస్తోందా అనే చర్చ బలంగా వినిపిస్తుంది.

# చీరలో శ్రీలీల గుబులు పుట్టించే ట్రీట్



తనదైన ప్రతిభతో ప్రజల హృదయాలలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న శ్రీలీల పోటీలో ఎందరు ఉన్నా తన రేంజ్ వేరే లెవల్ అని ప్రతిసారీ నిరూపిస్తోంది. ఈ బ్యూటీ టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకూ కెరీర్ పరంగా దూసుకెళుతోంది. అన్ని పరిశ్రమల్లోని టాప్ హీరోల సరసన అవకాశాలు అందుకుంటోంది. ఓవైపు కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నా శ్రీలీల వరుస ఫోటోషూట్లతో అన్ లిమిటెడ్ ట్రీట్ ఇస్తోంది. 24 ఏళ్ల ఈ బ్యూటీ ఇప్పుడు చీరలో తన అందచందాలను ఎలివేట్ చేసిన తీరుకు కుర్రకారు సాహొ అనేస్తున్నారు. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోషూట్ ఇంటర్నెట్‌లో గుబులు పెంచుతోంది. డార్క్ గ్రీన్ కలర్ శారీలో బీచ్ పరిసరాలలో ప్రత్యేకంగా ఈ ఫోటోషూట్ ని ప్లాన్ చేయడం ఆసక్తిని కలిగిస్తోంది. సముద్రపు అంచున నల్లని మట్టి దిబ్బలపై సాహసోపేతంగా శ్రీలీల ఈ ఫోటోషూట్ లో పాల్గొంది. ఈ యూనిక్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. ప్రస్తుతం బాలీవుడ్ లో ఆరంగేట్రమే కార్తీక్ ఆర్యన్ సరసన శ్రీలీల అవకాశం అందుకుంది. అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తున్న రొమాంటిక్ మ్యూజికల్ డ్రామాకు %-%తు మేరీ జిందగీ హై%-% అనే అధికారిక టైటిల్‌ను ఫిక్స్ చేసారు. ఆషిఖీ తరహాలో అద్భుతమైన మ్యూజికల్ డ్రామా నేపథ్యంలో ప్రేమకథతో ఈ చిత్రాన్ని రూపొందిస్తుండడం ఆసక్తికరం. మే 2026లో ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది. 2025 చివరి నాటికి టాకీ పూర్తవుతుంది. పోస్ట్-ప్రొడక్షన్ పాటల చిత్రీకరణ 2026 ప్రారంభంలో జరుగుతుంది. మే 2026 లో సినిమాని విడుదల చేస్తారు. మరోవైపు శ్రీలీల టాలీవుడ్ లోను పలు క్రేజీ ప్రాజెక్టులకు కమిట్ అయింది. మాస్ జాతర ఇప్పటికే చిత్రీకరణ పూర్తయింది. పరాశక్తి, ఉస్తాద్ భగత్ సింగ్ లాంటి భారీ చిత్రాలలోను ఈ బ్యూటీ నటించనుంది. కెరీర్ లో మొదటిసారి పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన %-%ఉస్తాద్ భగత్‌సింగ్%-%లో నటించే అవకాశం దక్కించుకుంది. ఈ క్రేజీ సినిమాలో తన పాత్ర చిత్రణ కోసం శ్రీలీల ఎంతో ఎగ్జయిటింగ్ గా వేచి చూస్తోంది. హరీష్ శంకర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో పవన్ పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా నటించనున్నారు.

# మీ అభిమానాలే నన్నునిలబెట్టాయి: నవీన్



టాలీవుడ్‌లో తన కామెడీ టైమింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో నవీన్ పోలిశెట్టి మళ్లీ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి సిద్ధమయ్యాడు. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ'తో కెరీర్‌కు బ్రేక్ రాగా, ఆ తర్వాత వచ్చిన 'జాతిరత్నాలు'తో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేశాడు. ఇటీవల అనుష్కతో చేసిన 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' కూడా మంచి విజయం సాధించడంతో ఆయన స్టార్ ఇమేజ్ మరింత పెరిగింది. ఇప్పుడీ క్రమంలో తన నాలుగో సినిమాగా 'అనగనగా ఒక రాజు'ని తెరపైకి తీసుకురావడానికి సిద్ధమవుతున్నాడు. అయితే ఈ సినిమా షూటింగ్ ప్రారంభించిన కొద్ది రోజులకే జరిగిన ప్రమాదం నవీన్ కెరీర్‌కు పెద్ద బ్రేక్ ఇచ్చింది. చేతికి, వెన్నెముకకు తీవ్ర గాయాలవడంతో దాదాపు ఏడాది పాటు షూటింగ్‌కు దూరమయ్యాడు. దీర్ఘ విరామం తరువాత ఈ సినిమాను పూర్తిచేసిన నవీన్ ఇప్పుడు సంక్రాంతి 2026 కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు.సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ 'అనగనగా ఒక రాజు' ఫస్ట్ సాంగ్‌ను విడుదల చేశారు. నాది సైలెంట్ బ్యాచ్ కాదు.. అల్లరి చేసే బ్యాచ్. నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే అది మీ అందరి సపోర్ట్ వల్లే. ఏజెంట్ ఆత్రేయ, జాతిరత్నాలు, మిస్ శెట్టి సినిమాలను మీరు ఎంత ప్రేమించారో తెలుసు. ఈ సినిమాను కూడా అదే ప్రేమతో ఆదరిస్తారని నమ్మకం ఉందన్నాడు. ఈ సినిమాలో పాట పాడాను, డ్యాన్స్ చేశాను? ఈ సారి పండగకి మీ ముందుకు రానున్నాను' అని అన్నారు. నవీన్ భావోద్వేగ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు 'అనగనగా ఒక రాజు'పై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ప్రమాదాన్ని జయించి, ప్రేక్షకుల ముందుకు వస్తున్న నవీన్ ప్రయాణం ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.